గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు ... రు. 27/-
అర్ధ సంవత్సరమునకు ... రు. 14/-
మూడు నెలలకు ... రు. 7/-
ఒక ప్రతికి వెల 7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందాతీసుకొనబడదు.

మేనేజరు,

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ

సంపుటి 16 • సంచిక 40 | హైదరాబాద్ | 11-2-63 సోమవారం | 4 పేజీలు 7 నయాపైసలు

భారత సైనికులపై చైనా ఆరోపణలు

స్పాంగుర్ సరస్సు ప్రాంతంలోముందుకు చొచ్చుకువస్తున్నారని

పెకింగ్, ఫిబ్రవరి 10: లడాక్‌లోని స్పాంగుర్ సరస్సు ప్రాంతంలో భారతసైనికులు ముందుకు చొచ్చుకొని వస్తున్నారని ఈ విధంగా యుద్ధ విరమణను భగ్నపరిచేస్తున్నారని ఇక్కడి భారత రాయబార కార్యాలయానికి చైనా తీవ్ర ఆక్షేపణ తెలిపినట్లుగా నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది. చైనా యుద్ధవిరమణను జరిపినా భారతసైనికులు కవ్వింపుచర్యలకు దిగుతున్నారని ఇది తీవ్రవిభ్యంతరకరమైన విషయమని రెండు రోజుల క్రితం అందచేయబడిన ఆక్షేపణలేఖలో తెలుపబడింది. ఈ ప్రాంతములో తమ సైనికులు 20 కి.మీ. మీటర్లు వెనక్కువెళ్లారని చైనా అంటున్నది.

ఫలమయ్యేదశకు కాశ్మీర్ చర్చలు వచ్చినవట

కాశ్మీర్‌లో వ్యవహారం ఆయువు పట్టుగా ఉన్నట్లు భూటో

తుదిఘట్టంలో సమాధానం కుదిరితే తప్ప చర్చలు ఇక కొనసాగేధోరణిలో లేనిస్థితి

కరాచి, ఫిబ్ర 10

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఉద్దేశించిన ఇండో-పాకిస్తాన్ చర్చలు ఫలించే అవకాశాలు వేడంతగా కనిపించడం లేదు. కాశ్మీర్ లోయ ప్రాంతం ఎవరికి చెందాలన్న అంశంమీద మూడవ దశలో సాగుతున్న కాశ్మీర్ చర్చలు విఫలమయ్యేట్లు ఉన్నాయి. ఆఖరుక్షణంలో ఏదైనా రాజీకుదిరితే యేమోతప్ప లేకుంటే ఇక కాశ్మీర్ చర్చలు కొనసాగకపోవచ్చునని భావించ బడుతున్నది.

కాశ్మీర్ విభజన ప్రతిపాదనకు సంబంధించిన పథకముపై నేడు రెండు సార్లు సమావేశమయిన ఉభయదేశాల ప్రతినిధివర్గాల వాయకులు పర్దార్ స్వర్ణసింగు, జుల్ఫీ. భూటోలు సమాధానానికి రాలేకపోయారు. వారిరువురూ నేడు 9 నిమిషాలపాటు జరిపిన చర్చలు ఏమాత్రం లాభించలేదని తెలుస్తున్నది.

విదేశీ విలేఖరులతో మాట్లాడుతూ భూటో కాశ్మీర్‌లో య సమస్య ఇప్పటి చర్చలకు ఆయువుపట్టుగా ఉందని అన్నాడు. ఆ కాశ్మీర్ లోయ ప్రాంతం ఏమౌతుందన్నది ప్రధానాంశమవుతున్నదట. నేటిరాత్రి భోజనాల అనంతరం రాత్రి 11 గంటలకు పర్దార్ స్వర్ణసింగ్, భూటోలు చర్చలు ప్రారంభించారు. ఈ చర్చల్లో ఏమైనా సమాధానం కుదిరితే ఏమో గాని లేకుంటే కాశ్మీర్‌లోయ సమస్యపై ఉభయదేశాల దృక్పథాలూ దక్షిణ ఉత్తరధ్రువాల వలె ఉన్నట్లు భూటో అన్నాడు.

కాశ్మీర్ చర్చలు నాల్గోదశను అందుకుంటాయా అన్న ప్రశ్నకాతడు ఏదయినా ఒక సమాధానం కుదరనప్పుడు ఆ అవకాశం అవసరమనుకుంటానన్నాడు. పాకిస్తాన్ సంబంధించినంత మట్టుకు పాకిస్తాన్ తరఫున చర్చలు విఫలం కావాలనుకోడం లేదని భూటో అన్నాడు. చర్చలు ఫలించే అవకాశాలు అంతగా కనిపించకపోతున్నప్పటికీ మా ప్రయత్నాలు మేము చేస్తామని భూటో అన్నాడు కూడా.

సింహళంలో విదేశీ స్థావరాలు

యేర్పడే అవకాశం లేదని ఇండియాలోని సిలోన్ దౌత్య ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

సింహళంలో ఒకవౌకాకేంద్రాన్ని చైనా యేర్పాటు చేస్తుందని పత్రికలో పడ్డ వార్తను భారత దేశంలోని సింహళ రాయబార కార్యాలయ అధికార ప్రతినిధి ఖండిస్తూ నిన్న ఒక ప్రకటన చేశారు. దానిలో యీవార్త సత్యదూరమైనదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. సింహళ రాయబార కార్యాలయ ప్రతినిధి తన ప్రభుత్వము ఉత్తర్వుల ననుసరించి యీ ప్రకటన చేశారు. సింహళంలో విదేశీస్థావరాల యేర్పాటుకు సంబంధించిన విషయాలలో సింహళ ప్రభుత్వ వైఖరి అందరికీ తెలిసినదేనని సింహళ దౌత్య ప్రతినిధి స్పష్టము చేస్తూ తన భూభాగంలో విదేశీస్థావరాలు నెలకొల్పుటకు సింహళం అంగీకరిస్తుందన్న ఆలోచనకు అవకాశమే లేదన్నారు.

జాతీయ రక్షణ నిధి వసూళ్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

జాతీయ రక్షణ నిధి కేంద్రభాగాను నిన్నటివరకు రు. 89.28 కోట్లు జమ అయినవి. దీనిలో రు. 27 లక్షలు బ్రిటన్ నుండి రు. 40 లక్షలు ఇతర దేశాలనుండి అందిన విరాళాలుకలవు. ఈమొత్తం కాక 126110 తులాల బంగారం గూడా విరాళంగా అందించింది.

మౌలాలీపద్ద ఆరుబయలు శైలుకృషి

పత్రికా విలేఖరులకు అధికారుల వివరణ

హైద్రాబాద్, ఫిబ్ర 10

హత్య కేసుల్లో యావజ్జీవశిక్షపడ్డ 40 మంది దీర్ఘశిక్ష అనుభవిస్తున్న ఖైదీలు (వ్యవసాయ రంగానికి చెందిన వ్యక్తులు) ఆరుబయలు శైలుకు చెందిన 93 యకరాల వ్యవసాయ క్షేత్రంలో నిన్న రైతుల మాదిరిగా వ్యవసాయ పనులు చేయప్రారంభించారు. రాష్ట్రములో యీ మాదిరి శైలు ఒకే ఒకటి హైదరాబాద్ నగరానికి 14 మైళ్ళ దూరంలోవున్న మౌలాలీపద్దవున్నది. ఈ 40 మంది ఖైదీలు మౌలాలీలోని ఆరుబయలు శైలుకు చెందినవారే. ఈ శైలుకు సంబంధించిన వ్యవసాయ క్షేత్రంపట్టూ యెలాంటి పైర్ ఫెన్సింగు లేని సాయుధ పోలీసుల కాపలాగాని యేర్పాటు చేయలేదు. మౌలాలీ శైలు నిర్వహణకు ఒక డిప్యూటీ జైలరు 6 గురు మామూలు జవానులు నియమితులైవున్నారు.

సత్ప్రవర్తనగల యీ 40 మంది ఖైదీలు వర్తమాన సంవత్సరంలో రూ 28 వేలు విలువచేయు ఆహారపదార్థులను పండించినట్లు మౌలాలీ శైలు అధికారి ఒకరితల్లి తెలుస్తున్నది. పత్రికా ప్రతినిధులు కొందరు నిన్న మౌలాలీలోని ఆరుబయలు శైలు సందర్శించారు. ఖైదీలకు సత్ప్రవర్తన మొదలైన మంచి అలవాట్లు అలవడటానికి తగుఅవకాశాలు కల్పించుటకై మునూరు 9 యోధ్దక్రితం మౌలాలీ వద్ద యీ ఆరుబయలు శైలు ప్రారంభించబడినదని విలేఖరులకు అధికారులు తెలుపుతూ యీ శైలు ద్వారా జరిగిన కృషిని వివరించారు.

ఢిల్లీలో రక్షణ నిధికయిన క్రికెట్ ఆట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

నేడిక్కడ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ టాస్ వేసి ప్రారంభించిన నాల్గు దినాల క్రికెట్ మ్యాచ్‌లో టాస్‌గా ఉపయోగించిన నవరత్నపు వేలం వేయగా రు- 7018 పాడబడింది.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ, ప్రధాని శ్రీ నెహ్రూల మనుమళ్లు క్రికెట్ బ్యాట్‌లు రెండు వేలము చేయగా రు- 2102లు లభించాయి. వీటిని బరోడా మహారాజా, ఎం. బి. యల్. మాధూర్‌లు కొన్నారు.

ఈ క్రికెట్ మ్యాచ్ జాతీయ రక్షణ నిధికయి ఆడబడుతున్నది.

కాంగో ప్రధాని బెల్జియం పర్యటన

బ్రిస్సెల్స్, ఫిబ్రవరి 10

కాంగో ప్రధాని సిరిల్ అదౌలా బెల్జియం పర్యటనకయి యీ నెలలో వెళ్లనున్నాడు. బెల్జియం ప్రభుత్వము పంపిన ఆహ్వానాన్ని ఆతను అంగీకరించినట్లు కాంగో విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

కాశ్మీర్ లోయను వదులు కోడానికి అయూబ్ సంసిద్ధత

ఈఇంటర్వ్యూను వెల్లడించిన ఒకటెలివిజన్

ఇంటర్వ్యూఫిలింను పాక్ అధికారులు ధ్వంసం చేశారట

న్యూయార్క్, ఫిబ్రవరి 10

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికయి పాకిస్తాన్ ప్రతిపాదిస్తున్న కొన్ని కన్సెషన్‌లను ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో వెల్లడించగా ఆ టెలివిజను ఫిలింను పాకిస్తాను అధికారులు నాశనం చేశారు.

నేడివిషయాన్ని స్టేవన్ కాస్టింగ్ కంపెనీవారు వెల్లడించారు. అయూబ్ ఖాన్‌తో టెలివిజన్ ఇంటర్వ్యూ గతవారం జరుపబడింది. ఆ టెలివిజన్ ఫిలింను న్యూయార్క్‌కు తాము సహకరించి త్వరలో కస్టమ్స్ అడ్డంకులు తప్పించి పంపిస్తానని చెప్పి పాకిస్తాన్ అధికారులు తీసుకొని దానిలోని సౌండ్‌ట్రాక్‌ను పూర్తిగా చెరిపివేసి పంపించారని నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ నేడు తెలిపింది. ఈ ఫిలిం 8400 అడుగుల పొడవుగలదట.

ఈఇంటర్వ్యూలో అయూబ్ ఖాన్ కాశ్మీర్ లోయ ప్రాంతం విషయాన్ని వదులుకొని మిగిలిన కాశ్మీర్ భవితవ్యాన్నే ఇండియాతో తేల్చుటకానికి సిద్ధపడనున్నట్లు తెలియ చేశాడని ఇంటర్వ్యూ తీసుకున్న ఎన్- బి-సి- విలేఖరి తెలిపాడు.

ఈ టెలివిజన్ ఫిలింలో అయూబ్ ఖాన్ ఈఅంశాన్ని వెల్లడించడం పాకిస్తాన్ అధికారులకు ఇష్టంలేకపోయింది వారే, ఆ విషయాలు బ్రాడ్‌కాస్టు కాకుండా తొలగిస్తానని విలేఖరి తెలిపాడట కాని కొంత సేపటికి ఆ తొలగింపు అవసరం లేదనీ తామే న్యూయార్క్‌కు ఫిలింను త్వరగా పంపిస్తామనీ చెప్పి పాక్ అధికారులు ఆ ఫిలింను దక్కించుకొని అందులోనిమాగ్నెటిక్ సౌండ్ ట్రాక్‌ను చెరపివేసి పంపించారట.

నిజామాబాద్‌లో కలరా వ్యాప్తి

ఇప్పటికి50మందికిపైగా సోకగా 1 మంది మృతి

(మా విలేఖరి)

నిజామాబాద్, ఫిబ్ర 10

నిజామాబాద్ నగరములో కలరా నానాటికీ ఎక్కువవుతున్నదనీ చుట్టుప్రక్కగ్రామాలనుండి వచ్చే కూరగాయలు, పండ్లు, చాలు, పెరుగుల విషయమై పరిశుభ్రత ఆరోగ్య జాగ్రత్తలు గయికొనబడడములేదనీ తెలుస్తున్నది.

నిజామాబాదులో యిప్పటికి 50 మందికిపైగా కలరాసోకి 21 మంది చనిపోయారు.

ముసినిపలు అధికారులు మాత్రం టీకాలు వేయిస్తున్నారు. వ్యాధి వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ముసినిపలు అధ్యక్షుడు శ్రీ కె.వి. గంగాధర్ నేడన్నారు. రైలు స్టేషన్, బస్ స్టాండులవద్ద టీకాలువేసే యేర్పాట్లు జరగాలని భావింపబడుతున్నది. ప్రస్తుతం నిజామాబాదు నగరంలోని అప్పాల్లి వార్డు; బడకత్పురా, దిలాంగ్, స్టేషన్ ఏరియా, అవైగల్లీలలో వ్యాధి ఎక్కువగా ఉన్నదట.

మైసూరు ముఖ్యమంత్రితో కేంద్రమంత్రి ఇబ్రాహించర్చలు

ఇంకా తాము ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో కూడా చర్చించాల్సి ఉన్నట్లు ప్రకటన

బెంగుళూరు, ఫిబ్ర 10

కృష్ణా గోదావరీ నదీజలాల పంపిణీ సమస్యపై యీవేళ కేంద్ర ఇరిగేషన్ మంత్రి మహమ్మద్ ఇబ్రాహీం మైసూరు ముఖ్యమంత్రి శ్రీనిజలింగప్పతో మూడుగంటలపాటు మంతనాలు సాగించారు.

ఈచర్చల్లో కేంద్ర ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్, కేంద్రజలవిద్యుత్కమిషన్ అధికారులు, మైసూరు ప్రభుత్వ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

నదీజలాలను వాడుకోవలసిఉన్నవివిధ రాష్ట్రాల అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్నామనీ కాగా ప్రతిరాష్ట్రములోనూ జలాధారాల అవసరము ఉన్న ప్రాంతాలు పూర్తిగా అభివృద్ధి చెందేట్లు నదీజలాల్ని వినియోగించుకోవాలని అంగీకరించబడిందనీ యిందుకై ఇంకా చర్చలు జరిగినవిమ్మట పథకం వేసుకోవాలనీ శ్రీనిజలింగప్ప నేటి చర్చల అనంతరం విలేఖరులకు తెలిపారు.

ఈదశలో ఒక అంతిమ నిర్ణయము తీసుకోడం అవసరమే లేదనీ తాము ఇంకా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో అధికారులతో చర్చలు జరుపాల్సి ఉందనీ కేంద్రమంత్రి మహమ్మద్ ఇబ్రాహీం తెలియజేశారు. ఈ చర్చలన్నీ ముగిసినపిమ్మట మొత్తం పరిస్థితి సంతా సమీక్షించివీలున్నంత త్వరగా కేంద్రం తన ప్రతిపాదనల్ని తయారు చేయాలని ఇబ్రాహీం అన్నారు.

ఇరాక్ అంతటా ప్రశాంతత

బగ్దాద్, ఫిబ్రవరి 10

ఇరాక్ అంతటా నేడు ప్రశాంతముగా ఉన్నట్లు బగ్దాద్ రేడియో ప్రకటించింది. నగరంలో కర్ఫ్యూ ఎత్తివేయబడింది.

నేడు రైల్వేలు, విమానాశ్రయాలు మామూలుగా పనిచేశాయి. రేవటి నుండి కాలేజీలు, పాఠశాలలు తెరుస్తారట.

యుగోస్లావియా ప్రభుత్వము కూడా మాతన ఇరాక్ ప్రభుత్వాన్ని నేడు గుర్తిస్తూ ప్రకటనచేసింది.

లక్నోలో నేడే సహకారశాఖ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

లక్నోలో నేడు ఫిబ్రవరి 11 న ప్రారంభమై రెండు రోజులు జరుగనున్న రాష్ట్ర సహకారశాఖమంత్రుల సమావేశంలో గ్రామీణ స్వచ్ఛంద సేవక దళ కార్యక్రమంలో సహకార సంఘాల పాత్రను గురించి చర్చించబడుతుంది.

వినియోగదారుల సహకార సంఘాల ప్రస్తుతస్థితి, సహకార వ్యవసాయ ప్రగతిని సమీక్షించి ఈ సమావేశములోని గ్రామీణ ప్రాంతాలలో సహకార సంఘాలద్వారా వినియోగదారి వస్తువులను పంపిణీ విషయాన్ని చర్చిస్తారు. సహకార మార్కెటింగ్ అభివృద్ధి విషయంగూడా, ముఖ్యంగా సహకార సంఘాల వనరుల పెంపొందించే విషయాన్ని గూడా అందు చర్చిస్తారు. సహకార విషయాలలో శిక్షణ, విద్య విషయమై గూడా సహకార శాఖ మంత్రులు చర్చిస్తారు. కాంట్రాక్టు కూలీలు, వాస్తు నిర్మాణ సహకార సంఘాల కార్యక్రమంగూడా ఆసమావేశంలో సమీక్షించబడుతుంది.

సహకార సంఘాల వ్యాపారశాఖాధీ అప్పులను అందజేసే విషయాన్ని పరిశీలించటానికి యేర్పాటుచేయబడిన సంఘ సిఫారసులను గూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

సహకార శాఖ మంత్రుల సమావేశానికి ముందుగా ఫిబ్రవరి 7, 8 తేదీలలో జరిగే సహకార సంఘాల రిజిస్ట్రార్ల సమావేశంలోచేయబడినతమ సిఫారసులను రాష్ట్ర సహకారశాఖ మంత్రుల సమావేశం యెదుట వుంచుతారు.

రాష్ట్ర సహకారశాఖ మంత్రుల క్రిందటి సమావేశం 1961అక్టోబరులో న్యూఢిల్లీలో జరిగింది.

కొలంబో ప్రతిపాదనలు అంగీకరించే బాధ్యతచైనాదే

ఇందుకై మార్పులు, చేర్పులకోసం చైనాతో చర్చించేదిలేదని శ్రీ శాస్త్రి

పిల్లాంగ్, ఫిబ్రవరి 10

కొలంబో ప్రతిపాదనల్లో మార్పులు, చేర్పుల నిమిత్తం చైనాతో ఇండియా చర్చలు జరుపాలన్న సూచనను కేంద్రహోం మంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి నేడు ఖండించారు. మార్పు మండల కౌన్సిల్ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ నేడు శ్రీ శాస్త్రి కొలంబో ప్రతిపాదనల్ని ఇండియా ఆమోదించింది, ఇక అమోదించినా నిరాకరించినా చైనాదే బాధ్యత అన్నారు.

మన ప్రయత్నాలన్నిటికీ చైనా దండయాత్రతో కూడిపెట్టడం కూడదంటూ శ్రీ లాల్ బహద్దర్ యిరుజాతి కూడా మన సాయుధదళాలను తగినంత పటిష్టంచేసుకోవలసిఉందన్నారు. ఇందుకై ఆయుధోత్పత్తి మాత్రమే కాదు, ఆహారధాన్యాలు, పారిశ్రామిక ఉత్పత్తులు కూడా దేశములో పెరగాలని శ్రీశాస్త్రి అన్నారు, ఇందుకై సమీకృతకృషి అవసరము. అన్ని రాష్ట్రాలూ ఏకలక్ష్యంతో సాగాలని ఆయన ఉద్బోధించారు.

కొలంబో ప్రతిపాదనల్ని తాను ఆమోదించలేదు కాబట్టి చైనాభారత ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టడానికి ప్రయత్నించవచ్చుననీ చైనాదండయాత్రతర్వాత ప్రజానీకంలో ఏర్పడిన ప్రగాఢ చైతన్యం అదే ప్రభావముతో ఎక్కువకాలం నిలువజాలదు కావున ప్రభుత్వాన్ని నిర్వహించే బాధ్యతాయుత పదవులవారు చాల అప్రమత్తంగా జాగరితంగా ఉండాలని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి తెలియజేశారు.

పౌరరక్షణ విధానాలను గురించి మాట్లాడుచూ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి బ్రిటిష్ నిపుణుడు జనరల్ ఇర్విన్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఆయా రాష్ట్రాల అభిప్రాయాలతోపాటు ఒక నివేదిక అందజేశారనీ ఈలోగా కందకాలు త్రవ్వడం బ్లాక్‌కౌట్లు రిహార్సల్ చేయడం నిలిపివేయాలి అందిగా ఉత్తర్వు లివ్వబడ్డాయనీ అన్నారు.

హోంగార్డు దళాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ శ్రీశాస్త్రి దేశంలో 10లక్షల మంది హోంగార్డులు తయారు కావగలరని చెప్పారు. ప్రతి రాష్ట్రంలోనూ 10-12 వారాల్లో హోంగార్డులకు రిక్రూటుమెంటు పూర్తి కావగలదన్నారు.

అవాంతర పరిస్థితిలో అత్యవసర కార్యక్రమాలన్నింటినీ తక్షణం నిర్వహించేందుకు ప్రతి రాష్ట్రంలోను ప్రధాన కార్యదర్శి మరి ముగ్గురు నలుగురు కీలకాధికారులతో ఒకకమిటీ ఉండాలని శ్రీ శాస్త్రి అభిప్రాయం వెల్లడించారు.

నిల్చారులో యిటీవలి పౌర్జన్య సంఘటనలకు శ్రీశాస్త్రి తన విచారం వ్యక్తపరిచి ఆస్సాం ప్రభుత్వం యీ విషయమై విచారణ జరిపిస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈ నిల్చార్ అల్లర్లలో 9 మంది చనిపోయారు. నిల్చారులో సరస్వతీదేవి విగ్రహ నిమజ్జనోత్సవం సందర్భంగా కొట్లాటలు జరిగాయి.

రేడియో మహిళా మండలి వారిచే మరో 630 గ్రాముల బంగారం

రక్షణ నిధికి సమర్పణ

హైద్రాబాద్, ఫిబ్ర 10

హైద్రాబాదు రేడియో మహిళా మండలివారు ఈవేళ ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగినసభలో రెండవ పారిగా జాతీయ రక్షణ నిధికి 630 గ్రాముల బంగారాన్ని సమర్పించారు.

కిందటినెలలో ఈ మహిళామండలి వారు 1400 రూపాయలు, 234 గ్రాముల బరిగారం రక్షణ నిధికి గాను మేయర్ శ్రీమతి కుముదినీదేవికి అందజేశారు.

శ్రీమతి నాగరత్నమ్మ రేడియో మహిళామండలి కృషికి అభినందనలు అందజేశారు.

దేశరక్షణ వ్యవహారాలలో మహిళల పాత్రను గురించి శ్రీమతులు సరిగం లక్ష్మీబాయమ్మ, పాన్నమ్మా కరియప్ప, సుజాతా జనిరెడ్డి ప్రశ్నలు ప్రసంగించారు.

మోపీ మహాసభలో భారత విజయం

చైనా కొలంబోప్రతిపాదనల్ని ఆమోదించాలన్న ఐక్య అరబ్ రిపబ్లిక్ తీర్మానామోదం

మోపీ, ఫిబ్ర 10

నేటితో ఇక్కడ ముగియవస్తున్న మూడవ ఆఫ్రేషియా సంఘటన మహాసభలో చైనా-ఇండియా సరిహద్దు తగాదాను పరిష్కరించడానికి కొలంబోదేశాలు కావించిన ప్రయత్నాలను అభినందిస్తూ కొలంబో ప్రతిపాదనల్ని ఉభయదేశాలూ ఆమోదించాలని ఐక్యఅరబ్ రిపబ్లిక్ తెచ్చిన తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించబడింది.

కొలంబో ప్రతిపాదనల్ని చైనా ఆమోదించాలంటూ ఇండియాతెచ్చిన తీర్మానాన్ని చైనాఖండించడంపై ఆఫ్రేషియా మహాసభ రాజకీయమండలి ఉపసంహరించడంతో భారతప్రతినిధివర్గం వాకౌట్ జరిపిన విషయం పాఠకులు ఎరిగిందే.

నేడు అదేఅంశాన్ని పేర్కొంటూ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడడంతో భారతదేశం ఈ మహాసభలో విజయంపొందినట్లయింది. ఈ తీర్మానామోదం వార్త మన భారత ప్రతినిధి వర్గానికి తక్షణమే తెలిపారు. అనంతరము భారతప్రతినిధివర్గం సమావేశ మందిరంలోకి ప్రవేశించింది. అధ్యక్షునితో సహా ఎల్లరూ వేచి భారత ప్రతినిధివర్గం రాకకు హర్ష సూచకముగా కరతాళధ్వనులు చేశారు. కొందరు ప్రతినిధులు భారతప్రతినిధులను కౌగలించుకొని వారి చేతులు ముద్దాడారు.

ఆఫ్రేషియా రాజ్యాలలో విభేదాలు రాకుండా గత మూడు దినాలుగా ఆహోరాత్రాలు టాంగనికా మంత్రి ఆస్కార్ కంబోనా (అధ్యక్షుడు యూసఫ్ ఎల్ సబాయి (కాయిరో) పనిచేసి చైనా ప్రతినిధి తొంటి చెయ్యి అడ్డుపెట్టకుండా నచ్చజెప్పి మౌనపరిచారు.

నేడు భారత ప్రతినిధులు తిరిగి సమావేశ మందిరంలోప్రవేశిస్తుండగా చైనా ప్రతినిధివర్గం వారు కూడా లేచి కరతాళధ్వనులు చేశారు.

నిమ్మట అధ్యక్షుడు కరబోనా హర్షధ్వానాల మధ్య ఆఫ్రేషియా మహాసభ విజయవంతమైందనీ మనం పమైక్యంగా నిలిచామని ప్రకటించారు.

నేటితో ముగుస్తున్న యీ సమావేశం యీనాటి అల్జీరియాలో కొనసాగుతుంది.

మల్లీ దాడిచేస్తే చైనాకు గుణపాఠం

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ హెచ్చరిక

బొంబాయి, ఫిబ్ర 10

చైనా దురాక్రమణను కేవలం ఏదో సరిహద్దుతగాదా అంటూ లోనికి వేసే వీలులేదనీ ప్రస్తుత దురాక్రమణ విధానం అనుసరిస్తున్న ప్రభుత్వం చైనాలో ఉన్నంత కాలం ఇండియా అప్రమత్తంగానే ఉండాలనీ కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు హెచ్చరించారు.

సరిహద్దు వివాదం ఇండియాపై దాడిచేయడానికి చైనాచూపిన సాకు తప్ప నిజమైన కారణాలు చాలాగాఢముగా వేళ్ళు పాతుకొని ఉన్నాయని శ్రీ చ్యవన్ అన్నారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయంలో మాట్లాడుతూ యీ రాత్రి శ్రీ చ్యవన్ చైనానమ్మడమంత పొరబాటు మరికూడబోదన్నారు. చైనా ఇలా తడిగుడ్డతో గొంతులుకోస్తుందని ఎవరూ అనుకోలేదు. నిరంతర అప్రమత్తత అవసరమని భారత ప్రభుత్వం గ్రహించింది. అందుకే ప్రయత్నాలు సాగుతున్నాయి. యుద్ధ ఫలితాలు ఎలాఉన్నా సరే మళ్లీ చైనాయుద్ధానికిదిగితే తగుపాఠం చెప్పుకుంటుంది- అని శ్రీ చ్యవన్ తెలిపారు.

అయితే ఇండియాతానుగా యుద్ధానికిదిగదలకూడా ఆయనస్పష్టపరిచారు.

బంగారం నిబంధనల ద్వారా మూడాభిప్రాయాల తొలగింపు

నదియాడ్, ఫిబ్ర 10

తరతరాలుగా ఉన్న మూడాభిప్రాయాలు ఇప్పటిబంగారంకంట్రోలు ఉత్తర్వులద్వారా తొలగుతున్నాయని కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి అభిప్రాయం వెల్లడించారు.

ఈ మూఢాభిప్రాయాలకు తగిలిన దెబ్బ కొంత విభ్రాంతికరంగా ఉన్నప్పటికీ ప్రజల మేలుకే ప్రభుత్వం పని చేస్తుంది కాబట్టి బంగారం నిబంధనలను కట్టుదిట్టంగా ప్రభుత్వం అమలు పరిచితీరుతుందని ఆయన తెలియజేశారు.

నిన్న యిక్కడికి సమీపాన గల కుంబరావ్ అను గ్రామంలో హోంగార్డుల శిక్షణశిబిరం ముగింపుత్సవంలో పాల్గొంటూ శ్రీదేశాయి యీ అభిప్రాయం వెల్లడించారు.

చైనా దురాక్రమణను గురించి ప్రస్తావించి ఆయన చైనా దురుద్దేశాలతో ప్రవర్తిస్తున్నది కాబట్టి హెచ్చరుకు పట్టిగానే వుంటున్నారు

ఈ ఉత్సవంలో గ్రామమందు వసూలు చేయబడిన 1714 గ్రాముల బరిగారం రక్షణ నిధికై కేంద్రార్థిక మంత్రికి అందజేయబడింది.

ఇరాన్ మంత్రి, నైజీరియా ప్రధాన న్యాయమూర్తి రాక

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

ఇరాన్ దేశీయాంగ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ పాదేమిర్ అజీజీ, నైజీరియా ప్రధాన న్యాయమూర్తి సర్ ఆడేటోకుంబో అడెమోలాలు నేడు పాన్ అమెరికన్ విమానములో ఢిల్లీకి వచ్చారు.

ఇరాన్ మంత్రి 8 దినాలు భారత దేశములో పర్యటిస్తాడు. ఫిబ్రవరి 18 న ఆయన బాంకాక్ వెళ్ళిపోతాడు. నైజీరియా ప్రధాన న్యాయమూర్తి ఫిబ్రవరి 27 వరకూ ఇండియాలో పర్యటించి వెళ్ళుతాడు.

భైంసామార్కెటింగ్ సొసైటీ భవనం

రాష్ట్రమంత్రి డా. ఎం. చెన్నారెడ్డిచే శంకుస్థాపన

ఆదిలాబాదు, ఫిబ్రవరి 10

భైంసా మార్కెటింగ్ సొసైటీ భవనానికి రాష్ట్రప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి గత మంగళవారమువారు శంకుస్థాపన చేశారు. రూ. 80 వేల అంచనా ఖర్చుతో యీభవనం నిర్మించబడుతుంది. రాష్ట్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి యీ సందర్భములో ప్రసంగిస్తూ దేశములో యేర్పడ్డ అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వస్తువులను సరవమైన ధరలకు విక్రయించవలసిందనివర్తకులకుసూచన చెప్పాడు. వ్యవసాయోత్పత్తులను అధికం చేయవలసిందని రాష్ట్రప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హోయగ్రీవాచారి రైతులకు విజ్ఞప్తి చేశారు.

మంచి సువాసనకి, రుచికి

లంసా చాకొలేట్ టీని
లాసా స్పెషల్ టీని
ఎల్లప్పుడు
ఉపయోగించండి
అన్ని పాపులలోను
దొరుకును

నీలగిరి టీ ఎంపోరియం

మొజంజాహి మార్కెట్, హైదరాబాద్.

ముఖ్యమంత్రి అభినందనలు

రక్షణనిధికి తోడ్పడ్డవారికి

హైదరాబాదు, ఫిబ్రవరి 10

రాష్ట్రంలోని ప్రజలు జాతీయ రక్షణనిధికి బంగారం రూపములోనే కాక నగదురూపములో 4కోట్లరూపాయలు విరాళమివ్వడం గమనార్హమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న యిక్కడ పేర్కొన్నారు.

జ్ఞాన్నిమించి విరాళాలు సేకరించుటలో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలో నాల్గవ స్థానం లభించిందని ఆయన చెప్పారు. ఎగ్జిబిషన్ క్లబ్ నిర్వహించిన వివిధపోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బహుమతి ప్రదానము చేశారు.

గోకినేపల్లి హైస్కూల్లో క్రీడోత్సవం

(స్వ. వి.)

ఖమ్మం, ఫిబ్రవరి 10

ఖమ్మంతాలూకా గోకినేపల్లి ఉన్నత పాఠశాల క్రీడా వార్షికోత్సవము నిన్న పాఠశాల ఆవరణలో అత్యంతవైభవోపేతంగా జరుపబడింది. సభకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావుగారు అధ్యక్షత వహించారు. ప్రత్యేకాహ్వానితులుగా ప్రఖ్యాత నాట్యాచార్యులు, కవి, గాయకులు అయిన శ్రీ వి. వి. నరసింహారావుగారు పాల్గొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. ఈశ్వరశాస్త్రి గారు అతిథులకు పురప్రముఖులకు స్వాగతము చెప్పారు.

శ్రీ వెంగళరావుగారు విద్యార్థుల సభనుద్దేశించి విద్యార్థుల విద్యాజ్ఞాన సముపార్జనతో పాటు మంచి ఆరోగ్యాన్ని, క్రమశిక్షణను కలిగివుండటం కూడా అవసరమన్నారు.

శ్రీ రాజేళ్ళ వెంకటరామారావు గారు శ్రీ వెంగళరావుగారినీ, శ్రీ వి. వి. నరసింహారావుగారినీ సభికులకు పరిచయం చేశారు. శ్రీ నరసింహారావుగారు జాతీయ సమైక్యతనీ, వాండ్లలో వుండే జాతిలోని మనస్తత్వాన్నీ వివరీకరిస్తూ తాము రచించిన గేయాలను సుధురంగా గానం చేశారు.

ఇంకా శ్రీయుతులు కె. శాంతయ్య, బావా వెంకటకోటయ్య ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం క్రీడా ప్రదర్శనల్లో ప్రథమ ద్వితీయులుగా వచ్చినవారికి శ్రీ వెంగళరావు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రగతి (బాలలనాటిక) వెంకన్నకావురం అను రెండు నాటికలు ప్రదర్శించారు.

శ్రీ రాజేళ్ళ కృతజ్ఞతలతో సభ ముగిసింది.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయడమేమనగా నేను సిద్దిపేట జిల్లా మెదకు గ్రామములో అమీనుకు దగ్గరికి సమీపములో వున్న ఇల్లు ముద్దిపల్ సంబంధి 10—2—63 గ అరికి సామితెటి పల్లేశము వల్ల సాయన్న వద్ద కరీదు చేసినాను దానికి బదులుగా ఇచ్చి అగ్రిమెంటు అఫ్ సేలు డీడు కూడా వ్రాయబడెను. ఇట్టి ఇల్లు ఎవరికే గాని ఇంతకు పూర్వము ఎవరికైనా అమ్మటంలో వున్నా గిర్యికి వున్నా ప్రానియిచ్చిన అట్టి కాగితములు నేటి తేదీనుంచి పాలు రోజుల లోపుగా నా ఆఫీసుకు వచ్చి చూపించగలరు తదుపరి రజిస్టర్ చేయించుకోబడును అతరువాత ఎవరికాక్కులు గూడా చట్టానికి చెల్లవేవు.

ఇట్లు

కె. నాగభూషణం

అడ్వొకేటు

సిద్దిపేట జిల్లా మెదక్

తేది. 10-2-63

2 వ వారం

మద్రాసు ఫిలిమ్‌వేస్ అసోసియేషన్ మొదటి బహుమతి పొందినది

ప్రగతి అర్టు ప్రొడక్షన్స్:

మా బాబు

(కొత్త ప్రింటు (తెలుగు)

కా: వాగేశ్వరరావు, సావిత్రి, లేంగి రమణారెడ్డి.

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాదు

ఆటలు: 2.00, 7.30, 10.30

మలయా, సింగపూర్ సాంస్కృతిక ప్రతినిధివర్గం

ఫిబ్రవరి 11న నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 10

సాంస్కృతిక బృందాల పర్యటనలకు సంబంధించి మలయా సమాఖ్య, సింగపూర్ ప్రభుత్వాలతో ఒప్పందం చేసుకున్న కార్యక్రమంలో భాగముగానూ, భారత ప్రభుత్వ సాంస్కృతిక కార్యకలాపాల పథకం క్రిందనూ సింగపూర్ ప్రభుత్వం మలయా సమాఖ్యలనుండి 12 మంది సభ్యులు గల ఒక సాంస్కృతిక ప్రతినిధి వర్గం ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 8—30 గంటలకు కలకత్తానుండి మన రాష్ట్ర రాజధానికి రానున్నది.

ఈ ప్రతినిధివర్గములో, సుప్రసిద్ధ కళాకారులు, సంగీత విద్వాంసులు, విద్యావేత్తలు, పత్రికా రచయితలు, కవులు సభ్యులుగా వున్నారు.

ప్రతినిధివర్గ సభ్యులు

ఈ సాంస్కృతిక ప్రతినిధివర్గంలో దిగువ మలయా దేశస్థులు వున్నారు; శ్రీ సమద్ సెద్ పత్రికా రచయిత, గ్రంథకర్త, కౌలాలంపూర్, శ్రీ కమాలుద్దిన్ ముహమ్మద్, చవలా రచయిత, కవి మర్మజ్ఞుడు, పత్రికా రచయిత, కౌలాలంపూర్, శ్రీ పాట్రిక్ ఎంగ్ క్వాన్, ఆర్టిస్టు టీచర్, కౌలాలంపూర్, శ్రీ మల్లికిన్ మనమ్ ఆర్టిస్టు, కౌలాలంపూర్, శ్రీ ఎ. ఎఫ్. ఆంథోని, మలయా సమాఖ్య సమాచార శాఖ ఎగ్జిబిషన్ ఆఫీసర్, శ్రీ ఆరిఫ్ బిన్ అహ్మద్, రేడియో మలయా బ్రాడ్కాస్టింగ్ అసిస్టెంట్, శ్రీ ఆంథోనీ ఫన్సెకా, సంగీత కార్యక్రమాలనిర్వాహకుడు, కౌలాలంపూర్, శ్రీ మొహమ్మద్ షేన్ బిన్ ఆరిఫ్, నాటక కర్త, శ్రీ రహ్మత్ బిన్ మరిమ్, పార్లమెంటరీ రిపోర్టర్, కౌలాలంపూర్, మలయా సమాఖ్య విద్యా మరిత్వ శాఖ పాఠశాలసంఘాలు, సాంస్కృతిక వ్యవహారాల అధికారి శ్రీ అబ్దుల్ మజీద్ బిన్ ఆత్మన్ మలయా సమాఖ్య ప్రభుత్వం తరపున కండక్టింగ్ ఆఫీసరుగా వుంటారు. సింగపూరు ప్రతినిధివర్గంలో శ్రీ ఇంచె మూరి మొహ్సిని, శ్రీ కె. సి. భాస్కర్ సభ్యులుగా వుంటారు.

ఈ సాంస్కృతిక ప్రతినిధి వర్గం వారు రాష్ట్ర రాజధానిలో రెండు రోజులు గడిపే సందర్భంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఫిబ్రవరి 11వ తేదీ మధ్యాహ్నం వీరు ముఖ్యమంత్రిని లాంఛనముగా కలుసుకుంటారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. అతిథి గృహములో మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత చార్మినార్‌ను, మక్కామసీదును చూస్తారు. సాయంత్రం హైదరాబాదు ఆకాశవాణి కేంద్రానికి వెళ్ళి స్థానిక కళాకారులను కలుసుకుంటారు.

ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం వీరు గోలకొండకోట, ఉస్మాన్ సాగర్‌లను సందర్శిస్తారు. మధ్యాహ్నం కుటీర పరిశ్రమ వస్తువుల కేంద్రాన్ని, నిర్మల్ పరిశ్రమ వస్తువుల కేంద్రాన్ని సందర్శిస్తారు. సమాచార, న్యాయ శాఖల మంత్రిని కలుసుకుంటారు. ఆ రోజు సాయంత్రం సంగీత, నాటక అకాడమీ వీరి గౌరవార్థం ఒకస్వాగత సభను ఏర్పాటుచేస్తుంది. ఫిబ్రవరి 13వ తేదీ ఉదయం 10—05 గంటలకు యీ బృందం విమానంలో హైదరాబాదు నుంచి మద్రాసుకు బయలుదేరుతుంది.

జిల్లా ఎంప్లాయిమెంటు శాఖ చేస్తున్న కృషి

ఖమ్మం ఎంప్లాయిమెంటు ఆఫీసర్ వివరణ

(స్వ. వి.)

ఖమ్మం, ఫిబ్రవరి 10

ఖమ్మంజిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసర్ శ్రీ యస్. కృష్ణమూర్తిగారు మొన్న స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుచు యిదిగువ విధముగా పేర్కొన్నారు.

జిల్లాలో ఎంప్లాయిమెంటు శాఖ ఆధ్వర్యాన 1962వ సంవత్సరములో స్త్రీ, పురుషుల మొత్తము 4074 మంది తమ పేరును నమోదు చేయించుకొనగా, అందులో యిప్పటికి 657 మందికి ప్రభుత్వోద్యోగాలు లభించినవనీ, అభ్యర్థులు నియమబద్ధంగా తమ పేరును నమోదుచేయించుకొని గడువు దాటిన అనంతరం తిరిగి తమ పేరును రిన్యూయల్ చేయించుకొనవలసి వుంటుందనీ అట్లాచేసిన ప్రతివారికీ ఇంటర్వ్యూ సభాలములో లభించగలదనీ అన్నారు.

జిల్లాలో భారీ యెత్తున ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబడుతున్నదనీ అందువలన అభ్యర్థులు తమ పేర్లను వెంటనే నమోదు చేయించుకొనవలెననీ ఇరిగేషన్ సైనిక రిక్రూట్ మెంటు కూడా జరుగనున్నదనీ యువకులు దేశసేవ చేయడానికి మంచితరుణమనీ వెంటనే సైన్యంలో చేరుటకు యువకులు ముందుకు రావాలనీ కోరారు. సైన్యములో చేరుటకు 5 అం॥ 4 అం॥ ఎత్తున 115 ఎల్. బి. ఎస్. బరువు 31 అం॥ 33 అం॥ చెస్టు 17 నుండి 25 సంవత్సరాలలోపు వారు తమ పేరును వెంటనే జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసుతో రిజిస్టరు చేయించుకొనవలెనని శ్రీ కృష్ణమూర్తిగారు పేర్కొన్నారు.

జాతీయ ప్రభుత్వం నేడు అవశ్యం

శ్రీ ప్రభాకర్‌జీ

(రచయిత ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు. అయినప్పటికీ ఈ వ్యాసంలోని భావాలు, నారి వ్యక్తిగత అభిప్రాయాలేగాని. సర్వోదయ మండలి తరపున వెల్లడించినవి కావని తెలియజేయుచున్నారు.)

రెండవ ప్రపంచ యుద్ధానంతరము విశ్వరాజకీయాలలో వచ్చిన విప్లవాత్మక పరిణామాలకు, సైన్సు అండ్ టెక్నాలజీ, సాధిస్తున్న విజయాలు తోడుకావడంలో సమాజంయొక్క అన్నిరంగాలలో ఊహాతీతమైనమార్పులు, అంచనాలకు మించిన వేగముతో వస్తున్నాయి. అందుచే పాతకాలపు నిర్ధారితాలు నిరర్థకం కావడం, వాటి ననుసరించి చేసుకున్న నిర్ణయాలు, నిర్మాణాలు నిరుపయోగం అవడంలో అసహజమేమీ లేదు.

అణుశక్తి బహిర్గతమైనప్పటినుండి ఒక సైన్స్‌టిస్టులలోనే గాకుండ, జిన్నితరహాల ప్రజల యోచనలోను పెద్ద మార్పు ప్రారంభమయింది. నియన్త్రణలానికి దారితప్పి పోకుండ సరికి ఆ మార్పు మరింత తీవ్రగతినిపొంది, తత్పర్యవసానముగా నిన్నటివరకు తలంపునకైనా దాని పెద్దపెద్ద మార్పులు అసహజంగా కనులువుగా నేడు వచ్చివేస్తున్నాయి. అచిరకాలంలోనే ఇంకా ఎంతో మార్పులు వచ్చేటట్లు సాదృశ్యాలు కనుపిస్తున్నాయి.

వందలాది మేగాటన్ భారంబులను నిలవపెట్టిన అధినేతలే, వాటినిప్రయోగించిన, శత్రువులతోపాటు తాము కూడా తుడుచుకుపోతామని బహిరంగముగా చెప్పుకునే పరివర్తన కలిగిందంటే, అది సామాన్యవిషయమా? తమ ఆళయసాధనకు సాయుధ విప్లవాలు, యుద్ధాలు అనివార్యమని, త్రికరణశుద్ధిగా శ్రీచతుర్విధోపాయాల ద్వారా కృషిచేసిన పార్టీల కూటముల నాయకులే నేడు అయుధాల ప్రయోగము అక్కరలేకుండానే లక్ష్యంతుడేరుతుందని విశ్వసించి, తదనుగుణ్యంగా మనోవాక్కాయ కర్మలలో వర్తిస్తూ తమ పాత సహచరులెవరైనా పూర్వపు ఫక్కీలో వ్యవహరిస్తుంటే, వారితో వీధిబడి వాదించుకునే స్థితివరకూవచ్చారంటే మామూలుమార్పా? సిద్ధాంతము, పాలసీ, ఎత్తుగడలలో ఏకత్వమే గాకుండ, దశాబ్దాల తరబడి అచంచలమైన సహచరత్వంగల దేశనాయకులు ఏర్పరచుకున్న అంతర్జాతీయ కూటములు—ఎన్నడూ తనలో అనుకోనిరీతిని విడిపోయి విశిష్టమైన పరిణామాలకు దారితీయడం, నిన్న మొన్నటివరకు పిలైన దేశాలను వలసలుగా చేసుకొని సాధ్యమైనంతవరకు దోచుకొని భాగ్యాలు గడించాలనే సామ్రాజ్యవాదధోరణిలో మెలగిన దేశాలు, వెనకబడిన దేశాలను వెంటనే అభివృద్ధి చేయుటకు సర్వవిధముల సహకరించుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని గుర్తించి—శక్తికొలది త్యాగాలకు సంసిద్ధం కావడం మొదలైని బ్రహ్మాండమైన మార్పులను బహుజాగ్రత్తగా పరిశీలించవలసిఉంది.

ఈనూతనదశలో విశ్వవ్యాప్తంగా వస్తున్న పరిణామాలతో నిమిత్తము లేకుండా ఏ దేశం మనగలుగుట సాధ్యంకాని విషయం. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా శాస్త్రీయ జ్ఞానం యొక్క ప్రభావంచే విశ్వం యొక్క వివిధ భాగాలు సన్నిహితమవుతున్నాయి. ఏదోవిధముగ ఏకత్వంవైపు గమనం సాగుతుంది. దానిని ఆపుట ఎవరికి శక్యం గాదు.

అమెరికా, పశ్చిమజర్మనీ, కామన్ వెల్తుదేశాలు ఒకవైపున, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు మరోవైపున పోటీపడుతూ భారతదేశంలో పెద్దస్కేలుమీద పెట్టుబడులు పెడుతున్నాయి. పరిశ్రమలను నెలకొల్పుతున్నాయి. సాంకేతిక, సాధారణ విద్యా విషయాలలో సాంస్కృతిక సమస్యలలో పైనచెప్పిన దేశాలన్నీ అనేకరూపాలలో తమతమ విధానాలను చొప్పించి, వలుకుబడిని పెంచుకోడానికి మనంగా ప్రయత్నాలు చేస్తున్నాయి.

దేశ స్వాతంత్ర్య సముపార్జన అనంతరం జాతీయ రంగంలో తద్వారా ఇతరరంగాలలో త్యాగం, నిరాడంబరతనన్నగిలి స్వార్థం, ఆడంబరం పెరుగుతూవచ్చాయి. అందుచే దేశంలో సామాజికవాతావరణం దేశాభ్యుదయమునకు జన సామాన్యం యొక్క శ్రేయస్సుకు, అనుగుణ్యం కాకుండా పోయింది. స్వార్థపరత్వం విజృంభణ కారణంగాటన్న సదవకాశాలు కూడా సద్వినియోగం కాకుండా పోతూ వచ్చాయి.

ఇంతలో చైనా కమ్యూనిస్టు సైన్యాలు భారత దేశంపై దాడిచేసి కొంత భూభాగాన్ని ఆక్రమించుట జరిగింది. దానితో దేశంలో గతంలో ఎన్నడూఎరుగని సంచలనం బయలు దేరింది. జాతీయభావం పొంగింది. వైదాపాలకులు, ఎత్తుగడలను మార్చడంతో ఉభదేశాలు సహజంగా కొంత చల్లపడ్డాయి.

ఏమైనా పైన పేర్కొనిన జాతీయ అంతర్జాతీయ పరిణామాలకు తోడు చైనాతో కమ్యూనిస్టులపాలన, అందులోను హింసాకాండతో పుట్టి పెరిగిన నాయకత్వం కింద నడచే పార్టీ రాజకీయం ఏర్పడడంతో భారత దేశం బాధ్యతలు విశేషంగా పెరిగాయి. మాటలలోగాకుండ ఆచరణలో అన్నివిధాల సుస్థిరమైన అభివృద్ధి తక్షణంసాధించి తీరాల్సిన ఆవశ్యకత అనివార్యమయినది. ఇట్టిపరిస్థితులలో మత కుల తగాయిదాలను పార్టీ, ముఠా సంఘర్షణలను దేశంభరించలేదు. సమష్టిప్రయోజనాలను, వ్యక్తుల స్వార్థాలకు బలి ఇవ్వలేదు. మతకులతత్వాలు, పాంతీయవాదాలు, పార్టీ ముఠా పక్షపాతాల అనర్థాలను చవిచూడడమేగాదు మితిమీరి అనుభవిస్తున్నాము. వీటిని సాగనిచ్చుట విజ్ఞతకాదు.

నేడు భారత దేశం ఆసియా ఆఫ్రికా ఖండాల దేశాలకు మార్గదర్శిగా వర్తించుటే గాక ప్రపంచ ప్రజాస్వామ్యానికి విశ్వ ఆస్తికతకు ప్రధాన రక్షణ శక్తిగా అభివృద్ధి చెందాలి. తుచ్ఛవిషయాన్ని భారతీయులే గాకుండ, ప్రపంచంలోని అభ్యుదయకర ప్రజానీకరణవత్తుగుర్తించినమన్ కార్యాచరణకు సంసిద్ధము కావాలి. ఇందుకు దైవము ధర్మము అనుకూలమనుటకు చరిత్రగమనమే సాక్షి.

ఈపరిస్థితుల కనుగుణ్యంగా దేశం పురోగమించాలంటే ప్రజలు ఆజాల గోపాలం చైతన్యవంతులై సుశిక్షితులై నిర్మాణయుతంగా కార్యోన్ముఖులు కావాలి. సకలసంపదలను సమృద్ధిగా పెంచాలి. ఉత్పత్తి చేసిన పరంటలు, సరకులు, దుబారా దుర్వినియోగం గాకుండా దీటిపట్ట నూర్కెటులో ప్రవేశించకుండా సహృదయతతో సమభావంతో వితరణజరగాలి. ప్రభుత్వ యంత్రంలో గాని. ప్రజారంగాలలో గాని అవినీతి ఆస్కారరహితయరాదు, నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్థం, నిష్పక్షపాతం, నిరంతర కృషి ప్రజలలో, నాయకులలో, ఉద్యోగులలో, కార్యకర్తలలో అభివృద్ధిచెంది ప్రజా సామాన్యానికి ఆదర్శం కావాలి.

పార్టీ దురహంకారం, సమన్వయ కృషికి ప్రబలశత్రువు. పార్టీ, ముఠా దృక్పథాలలో పని చేయు ప్రభుత్వాల హాయాంలో సమష్టికృషి సక్రమంగా జరుగుట సాధ్యంకాదనేది జగమెరిగిన సత్యం. ప్రస్తుతం ప్రజానీకంలో పార్టీలపై మోజు అంతగా లేదు. పార్టీల వాదోపవాదాలు నిష్ప్రయోజనం, నిరుత్సాహాలకు కారణమవుతున్నాయే గాని, ప్రజలను కార్యోన్ముఖులను చేయుటకు తోడ్పడుట లేదు. దేశంలోని పరిషద, దేశీయుల శక్తిసామర్థ్యాలు, విదేశీయుల సహాయం సద్వినియోగపడి, దేశంసర్వతోముఖాభివృద్ధిచెందాలంటే కేంద్రములో రాష్ట్రాలలో సమర్థమైన జాతీయ ప్రభుత్వాలు ఏర్పడాలి. అయితే అది ఎలక్షన్ కమిషన్ గుర్తించిన పార్టీల నుండి ఎన్నికలలో వచ్చిన ఓట్లనుబట్టో లేక మరో విధంగానో ప్రతినిధులనుతీసుకొని ఏర్పరచిన నిజమైన జాతీయ ప్రభుత్వము కానేరదు.

ప్రభుత్వ వ్యవహారాలలో, ప్రజా ఉద్యమంలో పార్టీ దృక్పథంపోయి జాతీయదృష్టిలో పనిజరగాలి, దేశములోని యావత్తు జనశక్తిని; సహజసంపదను. పెట్టుబడిని విదేశాలనుండిలభించే ధన,వస్తు, సాంకేతికాది సహాయాలను సమీకరించి, పాశిక పోకడలకు తావీయకుండా నిజాయితీతో కర్తవ్య నిర్వహణను సాగించగల కార్యశూరులతో కూడిన ప్రభుత్వాలు ఏర్పడాలి.

బాసర్‌లోని సరస్వతీ దేవాలయం

రాష్ట్ర మంత్రి యం. చెన్నారెడ్డిచే సందర్శన

ఆదిలాబాదు, ఫిబ్ర 10

రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖలమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి రాష్ట్ర ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి ప్రభృతులతోకలసి ఆదిలాబాదుజిల్లా బాసరులోని సరస్వతీదేవాలయాన్ని యీ నెల 7వ సందర్శించారు. భారత దేశములోవున్న రెండు సరస్వతీ దేవాలయాలలో బాసర్‌లోవున్నది ఒకటని మరొకటి కాశ్మీర్‌లో వున్నదని చెప్పబడుచున్నది. యాత్రికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించవలసిందని దేవస్థానకమిటీఅధ్యక్షునికి రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి సలహాయిచ్చారు.

అమెరికా ఖనిపోరులకు సలహాలిచ్చేవారికి శిక్షణ

వాషింగ్టన్, ఫిబ్ర 10

అమెరికన్ హైస్కూలు విద్యార్థులకు వారి భవిష్యత్ జీవితాలనుగురించి సలహాలిచ్చే స్త్రీ పురుషులకు విద్యార్థుల అవసరాలను గురించి ప్రత్యేక శిక్షణ నిస్తున్నారు.

పాఠశాల వదిలిన విద్యార్థులు, రోజురోజుకు మారుతుండే అమెరికన్ సాంకేతిక రంగంలో ప్రవేశించినప్పుడు ఎదుర్కొనే సమస్యలను గురించి ఈ ఉపాధ్యాయులు స్వయంగా తెలుసుకొనేందుకు అమెరికాఅంతటా యంత్రాలయాలు, కర్మాగారాల్లోవచ్చే మూడునెలలు, ప్రత్యేకశిక్షణ ఏర్పాట్లు చేయవలసిందిగా పారిశ్రామిక వేత్తలను కోరారు.

వివిధ వస్తువులచేత, బాణిజ్యము, వినియోగాలు, బ్యాంకింగు, కమ్యూనికేషన్లు, రవాణా, ఆస్పత్రి, ప్రభుత్వ విషయాలు, స్థానిక ఆర్థికవ్యవస్థ వివిధ ఘట్టాలను వారక్కడ స్వయముగా తెలుసుకొంటారు. వచ్చే ఆయిదేళ్ళలో ఎంతమంది కార్మికులు ఎలాఅవసరమో కూడా అక్కడ విశదీకరిస్తారు.

కాలేజీ చదువులకు వెళ్ళలనని అమెరికన్ పాఠశాల విద్యార్థులు తాము కార్మికరంగములో అడుగు పెట్టేముందు ఉన్నత పాఠశాలలోనే సాధ్యమైనంత సాంకేతిక శిక్షణ పొందటము లక్ష్యంగా అమెరికా వాణిజ్య మండళ్లు తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ ఏర్పాటయింది.

సహకార వ్యవహారాల శిక్షణ సమన్వయం

లక్నోలో 11, 12 తేదీలలో సహకార శాఖ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

లక్నోలో ఫిబ్రవరి 11, 12 తేదీలలో జరిగే రాష్ట్ర సహకార శాఖా మంత్రుల సమావేశంలో సహకార వ్యవహారాల శిక్షణలో సాధించబడిన అభివృద్ధిని సమీక్షిస్తారు.

జాతీయ సహకార సంఘం చే ఏర్పాటు చేయబడిన సహకార వ్యవహారాల శిక్షణ సంఘం. యీ సమన్వయాన్ని సాధించేబాధ్యత ప్రస్తుతము వహిస్తున్నది. ఈ విషయంలో తీసుకోవలసిన పెద్దచర్యలకోసం ఒకటి జాతీయ శిక్షణా కేంద్రాలను, మధ్యరకపు శిక్షణా కేంద్రాలను రాష్ట్రసంఘాలకు వప్పగించటం. మహారాష్ట్ర, గుజరాత్, ఒరిస్సా, మద్రాసు, అస్సాం, కేరళ రాష్ట్రాలలో ప్రస్తుతం జాతీయర్ స్థాయి శిక్షణా కేంద్రాలు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యం క్రింద పని చేస్తున్నాయి. మిగతా రాష్ట్రాలు గూడా ఈ విషయమై త్వరలో చర్యలు తీసుకోవాలని కోరబడుతుంది.

సహకార వ్యవహారాల పరిశోధన, ఉన్నతవిద్యకు ఉద్దేశింపబడిన కేంద్ర సంస్థ యేర్పాటుకు తొలి చర్యగా ప్రస్తుతం పూనాలోని కళాశాలను రెండు యూనిట్ల క్రింద విభజించటమైంది. ఒక యూనిట్ సీనియర్ ఆఫీసర్ల కోర్సును నిర్వహిస్తుంది. రెండవదిపూర్ రాష్ట్రరాష్ట్రసహకారసంఘం ద్వారా ఇంటర్ మీడియట్ కోర్సును నిర్వహిస్తుంది. మొదటిదాన్ని చివరకు కేంద్ర సంస్థగా అభివృద్ధి పరచాలని తలంచారు.

ప్రస్తుతం పనిచేస్తున్న శిక్షణా కేంద్రాల శక్తిని పూర్తిగా వినియోగించుకోటం జరగటం లేదనీ, ముఖ్యముగా సహకార మార్కెటింగు విషయాలలో యిది జరుగుతున్నదనీ, తలంచబడింది. అందుచేత మార్కెటింగ్ సంఘాలు తమ సిబ్బందికి శిక్షణ యిప్పించేట్లు చేయటానికి కృషిజరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు, సహకార సంస్థలు తమ అభ్యర్థులను ఈ శిక్షణ పొందటానికి ఎక్కువగా పంపాలని సూచించటమైంది.

సహకార విషయ విద్యను పాఠశాలలు, కళాశాలలలో ప్రవేశ పెట్టుటలో మెల్లగా అభివృద్ధి జరుగుతున్నది. విద్యాశాఖలు, విశ్వ విద్యాలయాలు ఈవిషయమై తీసుకు కృషిచేయవలసి వుందని వాటికి వచ్చవెప్పుమని రాష్ట్ర ప్రభుత్వాలను కోరటమైంది.

రాష్ట్ర పశువైద్య పశుసంవర్ధకశాఖల సిబ్బంది సంఘం

కార్యనిర్వాహకవర్గం

హైదరాబాద్, ఫిబ్ర 10

ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ పశుసంవర్ధక శాఖల ఉద్యోగుల సంఘం గత నవంబరు 4 న భారత రెడ్ యూనియన్ చట్టంక్రింద రిజిష్టరు చేయబడినది. ఈ యూనియన్‌లో ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా వున్నారు, సలహాదారు డా॥ జి. యస్. మేల్కోటే యం. పి. అధ్యక్షులు జి. వెంకట స్వామి, నిర్వాహకాధ్యక్షులు శ్రీ యం. ఏ. రషీద్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎస్. ఏ. బసీర్‌రజాకీ. ఎస్. యి. డి. డేవిడ్, యం. ఎ. రషీద్. ఎస్. యం. పౌద్. న్యాజి. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. హాస్సాముద్దిన్ రఫీక్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీయుతులు కె. యం. ఖాన్. యం. ఏ. అజీజ్, సహాయకార్యదర్శులు శ్రీయుతులు ఎస్. ఏ. రహీం. రాజ్ లింగం. కోశాధికారి శ్రీ యం. బాఖర్ మరో 15 మంది సభ్యులు కలరు.

సిలోన్‌లో చైనా నౌకాస్థావరం యేర్పాటు వార్త

ఖండిస్తూ చైనా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఖండన

పెకింగ్, ఫిబ్ర 10

సింహళంలో ఒక నౌకాస్థావరాన్ని చైనా నెలకొల్పతలపెట్టినట్లు భారత దేశంనుంచివెలువడిన ఒకవార్తాప్రతికలో పడ్డవార్తను చైనాదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి నిన్న ఖండించారు. నవచైనావార్తాసంస్థ ఈవార్తపై చేసిన ప్రకటనలో దానినిబట్టి అభూతకల్పనగా పేర్కొన్నట్లుఆయన వెల్లడించారు. సింహళ ప్రభుత్వంలోని పార్టుఫోలియోలేని మంత్రి శ్రీ ఫెలిక్స్ బండారునాయకే గత శుక్రవారంనాడే ఖండించినట్లుతెలుస్తున్నది.

ఫిజీలో భారత పర్యటన

లండన్, ఫిబ్ర 10

ఫిజీలోని లేటుకాలోని రాజన్ ఎడింబరో ప్రభువుకు ఫిజీ సైనికులు తమ జాతీయదస్తులలో ఫిబ్రవరి 2 వ తేదీన ప్యాగాలు చెప్పారు. నందిదివూనాశ్రయంనుంచి 15మైళ్ళ పొడవునా సైనికులు బారులుతీర్చారు. ఎనిమిది సంవత్సరాల భారతీయ బాలిక సబీర్ కార్ రాణి పుష్పగుచ్ఛమును సమర్పించారు. ఫిజీ జాతి నాయకులను భారతీయుల నాయకులను కలుసుకున్నారు రాణి.

బర్మా విప్లవసమితినాయకుని రాజీనామా

రంగూన్, ఫిబ్రవరి 10

బర్మా విప్లవ సమితిలో కొండవ స్థాయికి చెందిన వ్యక్తి బ్రిగేడియర్ అవరల్ ఆంగ్ గ్యి బర్మా సైనికదళపు సివిల్ వ్యవహారాలకు బాధ్యతవహించారు. వీరి రాజీనామా మన్నించబడినదని నివిన్ అనౌన్సుచేశాడు.

రాష్ట్రంలో అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం

1965 ఆఖరుకు లభించగలదని రాష్ట్రమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి వెల్లడి

ఆదిలాబాద్, ఫిబ్రవరి 1

రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ఇక్కడికి ఆదివారం వచ్చిన సందర్భంలో ముద్గల్ పంచాయతీసమితికి చెందిన గ్రామపంచాయతీల తరపున రక్షణ నిధికి విరాళముగా రూ. 27,108 లు ఆయనకు అందచేయబడినవి. రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ముద్గల్ సమితి సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ వ్యవసాయమునకు పరోక్షగవదేవతలుల అభివృద్ధి నిమిత్తము రాష్ట్రప్రభుత్వము తగు సౌకర్యాలు కల్పిస్తున్నదన్నారు. దేశప్రగతి సాధించుటకై నిర్దేశించిన పథకాల అమలు విషయములో గ్రామసర్ పంచ్‌లు మొక్కుబడి కార్యక్రమాలు తీసుకొని వృథాచేయకుండా అభివృద్ధి కార్యక్రమాలు లాంటి పనులు కార్మిక శ్రమదానం లు, గ్రామీణ వాలంటీరు దళాల ఆధ్వర్యాన జరుగుతాయని ఆయన చెప్పారు. గ్రామీణమంచినీటి సరఫరా స్కీం అన్ని గ్రామాలలో 1966 వ సంవత్సరము పూర్తి అయ్యేసరికి అమలు జరుగుతుందని రాష్ట్ర ప్రణాళిక మంత్రి తెలిపారు.

సమావేశము ప్రారంభములో సమితి అధ్యక్షులు రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి స్వాగతము చెపుతూ ఇరిగేషన్ పనుల సౌకర్యాలు పెంచుచేయవలసిన అవసరమెంతైనా ఉన్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సమావేశానికి హాజరైన సభ్యులలో రాష్ట్రప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి, ఆదిలాబాదుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారావు పల్నీకర్, శాసనసభ్యులు శ్రీ యుతులు టి. వరసింహారెడ్డి, గోవిందరెడ్డి ప్రభృతులు కలరు.

భువనగిరిలో భగవద్గీత పారాయణ

భువనగిరి, ఫిబ్రవరి 10

భువనగిరిలోని శ్రీసీతారామభక్త ఆంజనేయస్వామిగిరికి దక్షిణవైపు ఉన్న ఆలయములో కమిటీ వైపునుండి గీతా పారాయణము 40 దినములు జరుపుటకు నిశ్చయించబడినది. యీ కార్యక్రమానికి స్థానిక తహశీలుదారు శ్రీ ముంశిధర్ ప్రారంభోత్సవము చేసిరి. గీతా పారాయణ పూర్తి అయ్యేరోజున పేదలకు అన్నదానము చేయుటకు పన్నాలాలు చురుకుగా జరుగుచున్నవి ప్రతిదినము జరుగుతున్న యీ కార్యక్రమములో ప్రజలు విరివిగా ప

శక్తి

పరిశ్రమకు మరియు వ్యవసాయానికి



కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ మోటార్లు

మీ పారిశ్రామిక మరియు వ్యవసాయ కార్యాచరణ ఎంత పరిమాణంలో వున్నా సరే, జ్ఞాపకముంచుకోండి మీకు కావలసిన కార్యములను సమర్థంగాను, తక్కువ ఖర్చుతోను నెరవేర్చుటకు అనుకూలమైన కిర్లోస్కర్ మోటార్లు ఉన్నవి కిర్లోస్కర్ మోటార్లు, 500 హెచ్. పి. (హార్సుపవర్) వరకూ వివిధ రకాలలోను, సైజులలోను లభించుచున్నవి.

* సింగిల్ ఫేస్ ¼ నుంచి 1 హెచ్. పి.
* లూమ్ మోటార్లు ¼ నుంచి 1 హెచ్. పి.
* రింగ్ ఫ్రేమ్ మోటార్లు 7.5 నుంచి 15 హెచ్. పి.
* స్లేజ్ పూర్స్ ¼ నుంచి 100 హెచ్. పి.
* కార్డ్స్ మోటార్లు 1¼ నుంచి 2 హెచ్. పి.
* వర్టికల్ షాఫ్ట్ మోటార్లు నుంచి 600 హెచ్. పి.
* స్క్వేర్ కేజ్ అండ్ స్లిప్‌రింగ్ మోటార్లు 500 హెచ్. పి. వరకు

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

898/2 అండ్ 8 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

హెడ్ ఆఫీసు:- కిర్లోస్కర్ (వాడి.)

జిల్లా: సాంగ్లి, (మహారాష్ట్ర స్టేట్)

పారిశ్రామిక ఋణములు

ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రమే

రు. 10,000/- నుండి రు. 20,00,000/- వరకు

పనిలో నున్నవారు:

* చేతిపనుల తయారి * భద్రపరచుట * పవర్ అప్లికేషన్
* మైనింగ్ * హోటళ్ళు * రోడ్డు లేక నీటిమీద రవాణా.

పరిమితి 10 - 12 సంవత్సరములు

డిఫర్డ్ పేమెంట్ గ్యారంటీలు తీసుకొనబడును.

మిగతా వివరములకు సంప్రదించండి:

ఏ. పి. స్టేట్

ఫైనాన్షియల్ కార్పొరేషన్

ఛాపెల్ రోడ్ గన్‌ఫౌండ్రి హైదరాబాద్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీస్

1968-69 సం॥ నకు దిగువ నుదాహరించిన లైసెన్సు & డ్రైనేజ్ పన్ను యిక కుట్టినదనువాలతో సీల్డు టెండర్లు విడిగా కాని లేక కలిపిగాని దిగువ సంతకంచేసిన వారికి 28-2-1968 సాయం 1-0 గం॥ వరకు అందజేయవలెను. టెండర్లు అదేరోజు సాయం 8-0 గం॥ పోయిరయిన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వరుస సంఖ్య	లైసెన్సు & డ్రైనేజ్		అంచనా ఖరీదు
1.	147 ప్యూన్లు (చపరాసీలు)	రు.	7,758/-
2.	82 జవాన్లు & చౌకీదార్లు	,,	2 460/-
3.	16 వాహనపువన్ను జవాన్లు	,,	500/-
4.	14 లెజరీ జవాన్లు	,,	461/-
5.	256 ఆఫ్ట్రాయ్ జవాన్లు	,,	11,128/-
6.	44 డ్రైవర్లు, 26 క్లీనర్స్	,,	2 485/-
7.	12 స్టోర్ కీపర్స్	,,	200/-
8.	డ్రైవర్లకు 4 ప్రత్యేక యూనిఫారములు	,,	400/-
9.	1029 పురుష కార్మికులు, 1587 మహిళా కార్మికులు	,,	40,552/-
10.	కార్మిక సంక్షేమస్టాఫ్	,,	789/-

టెండర్ నిబంధనలు మరియు కోరబడిన అంశముల షెడ్యూలు గలిగిన టెండర్ ఫారములు (మూర్చుటకు వీలులేనివి) కాపీ రు. 1/- చెల్లించి పనిరోజులలో మున్సిపల్ లైసెన్సుండి పొందవచ్చును.

అంచనాఖరీదులో 2% కోరబడిన డిపాజిట్ పైకం, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ మున్సిపల్ ఫండ్స్ అకౌంట్ పర్సనల్ డిపాజిట్ క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సిటీ బ్రాంచీలో చెల్లించి చలాన్ కాపీని టెండరు వెంట జతపరుచవలెను.

టెండరు వెంట సంపిన నమూనాలకు సమానమైనవి, సమాధానపరుచగలవి సప్లయి చేయవలెను. తమ స్వంతఖర్చుపై హైదరాబాద్ దారుసలాం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో డెలివరీ చేయవలెను.

జునాయిడ్ అహమద్

డిప్యూటీ కమిషనర్.

ప్రస్తుతాంశం:

భారత విదేశాంగ విధానం

శ్రీ బి. కె. ఆర్. కరుడ్

ఎన్నాళ్లనుంచో పరాజ్యకూటమికీ చెందరాదన్న భారత వైదేశిక విధానము గురించి మనము మాట్లాడుకుంటూనే ఉన్నాము. అయినా విడ్డూరము ఏమిటంటే దీనికి అంతు అనేది కన్పించడంలేదు. జనులు దేనినచోటికి మళ్లీ రావడము, మళ్ళీ చచ్చి మొదలవడం అవిధంగా జరుగుతున్నది. చైనా దురాక్రమణను పురస్కరించుకుని ఈ వాద ప్రతివాదాలు మరి తలెలేగాయి. అంతేకాని, అని విషయమేమ్య అవగాహనము ఏదీ ఏర్పడలేదు. మన భూభాగంపైన జరిగిన దురాక్రమణమా, దానిలో వేర్వేరు ఘట్టాలమా, భారతదేశం అనుసరించే విధానాన్ని బలపరిచేవారూ వ్యతిరేకించేవారూ తమవాదానికి మద్దతుగా ఉపయోగించుకుంటున్నారు. భారత ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించేవారు చెప్పేవాదాల్లో ఒకటేమిటంటే చైనాతో బాగా పెద్ద ఎత్తున సైనిక సంఘర్షణకు దిగటము తప్పనిసరి అయింది. అంటే, ఈ సందర్భములో మన సైన్యానికి ఆధునిక ఆయుధాలు సమకూర్చి చేయడానికయితేనేం, రోడ్డు మీదుగానూ, విమానాల ద్వారానూ సరుకు రవాణా చేయడానికయితేనేం, సైనిక స్థావరాలను ఏర్పాటుచేయటానికి, విస్తృతపరచడానికి అయితేనేం, అమితమయిన ఖర్చు చేయవలసి ఉంటుంది. ఆయుధాలనూ ఇతర సరకులనూ ఇతరులవద్ద నుంచి కొనాలి అనేగనుక భారతదేశం బట్టబయలే వాటికి విధిగా విదేశ ద్రవ్యంలోనే చెల్లించాల్సివస్తుంది గనుక, మన ఆర్థిక వ్యవస్థ జారుమారయిపోతుంది. తమకు పరాజ్యకూటమికి చెందకూడదన్న పద్ధతితో చైనాను ఎదిరించే విధానానికి భారతదేశం స్వస్తిచెప్పకోవాలి. తనకు సాయంచేసే దేశాలతో సైనిక ఒడంబడికలు "కుదుర్చుకోవాలి"-ఇది వారి వాదం. మరో వాదం కూడా ఉంది. అదేమిటంటే- "స్వంత సాధన సంపత్తిమీద ఆధారపడుతూ భారతదేశే చైనాతో సమఉజ్జిగా ఎదిరించి నిలబడానికి ఎన్నో ఏండ్లు పడుతుంది. కాని, భారతదేశం ఆధునిక యుద్ధవిమానాలనుకానీ రాడార్ వంటి ఇతరయంత్ర పరికరాలనుకానీ స్వయంగా తయారు చేసుకోగలిగేవరకూ చైనా వారు ఆగరు. యుద్ధచర్యలుకొన్నాళ్లు నిలిచి పోయినప్పటికీ కూడా ఉత్తరోత్తర ఆధునిక ఇటో తేల్చుకునే పరిస్థితికి సిద్ధపడకుండా భారతదేశము ఉండలేదు. "అంటే, ఈసన్నాహాలు ఒకరకంగ అభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపుకుంటూనే సాగించవలసి వస్తుందన్న మాట. ఈ రెండు విధాల భారాన్ని మోయటము దేశానికి శక్తికి మించిన పని కావచ్చు" ఇది ఈ రెండవవాదం.

ఈ వాదాలలో కొన్నిటికి జవాబు ఇవ్వడంకూడా అనవసరమే. ఎందేత నంటే అసలు జరుగుతున్న సంఘటనలే వాటికి జవాబిచ్చినయ్. దురాక్రమణదారును ఎదుర్కోడానికి సాయం చేయండి అని భారతదేశము విజ్ఞప్తి చేసినప్పుడు ఎవరూకూడా "ముందు మీరు పరకూటమికి చెందరాదన్న విధానాన్ని వదులుకోండి అప్పుడు సాయం చేస్తాం" అనలేదు. బ్రిటన్, అమెరికాలు ఆయుధాలనూ, ఇతర సైనిక పరికరాలను వెంటనేసంపరాచేసినయ్. ఒకవేళ పెద్దఎత్తున చైనాదండయాత్ర జరిగితే విమానాల సహాయంతో ఈ దేశానికి రక్షణ కల్పించడము సంగతి చర్చించడానికని తమ సైనిక నిపుణులను పంపాయి మన దేశరక్షణ స్థోమతను పటిష్టముచేయడానికి అనువయిన ఇతరఏర్పాట్లు ఎన్నో చేసినాయి. ఇలా చేయడానికి కారణాలు అనేకరకాలున్నాయి. భారతదేశము కామన్వెల్తులో చేరింది. స్వేచ్ఛనుకథవిస్తున్న దేశాల్లో ఒకటి. హింస్రమృగాంతతో దురాక్రమణ జరపడానికి పూనుకున్న ఒకపెద్ద దేశంతో ముఖాముఖి యుద్ధానికి దిగవలసి వచ్చింది. చైనాకు సంబంధించినంతవరకు పరకూటమికి చెందకపోవడము అన్న ప్రశ్న లేదు. భారతదేశం స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో సౌభాగ్యవంతము కావడానికని దీర్ఘకాలంమీద భారీ ఎత్తున పెట్టుబడి పెట్టే దేశాలన్నీ ఒకటిగానే ఉన్నాయి. ఈ విధముగా పెట్టుబడి పెట్టింది ఒక అమెరికా, బ్రిటన్, ఇంకా పశ్చిమ రాజ్యాల కూటమికిచెందిన దేశాలే కాదు. సోవియట్ యూనియన్ ఇంకా కమ్యూనిస్టు రాజ్యకూటమిలో దేశాలు కూడా ఉన్నాయి. చైనా దురాక్రమణను గర్హించింది పశ్చిమ రాజ్యాలోక్కటేకాదు కమ్యూనిస్టు దేశాలుకూడా అదేపని చేసినాయి. సుప్రీం సోవియట్ సభలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమేనన్ చైనా తీసుకున్న తప్పట్ల అసమాధాన్యాన్నీ, దాచినా దాగని కోపాన్ని వ్యక్తపరచిన సంగతి అందరికీ తెలిసినదే.

అంచేత, ఆచరణరీత్యా, లేదా పనిజరుపుకోవడం రీత్యా ఏ రాజ్యకూటమికీ చెందరాదన్నవిధానం ఫలప్రదమే అయింది. ఆ విధానాన్ని సమర్థించడానికిగల కారణం ఇదొక్కటేకాదు. అందుకుగల కారణాలలో అది ప్రధానమయినదే కూడాకాదు. కొన్ని ఏళ్ళక్రితమే భారతదేశం ఈ విధానాన్ని స్వీకరించింది. ఉత్తరోత్తరా ఎన్నడో చైనావచ్చి చాడి జరుపుతుందని ఎవరూ ఊహించనేలేదు అసమయంలో. అదే పని అయిన విధానం అని తోచినందువల్లనే మనము దానిని స్వీకరించాము. కొత్తగా స్వాతంత్ర్యాన్ని గడించుకున్న దేశం దడయినా సైనికరీత్యా బలిష్ఠమయిన పక్కన దేశము చాటునో, లేదా కొన్ని దేశాలకూటమి చాటునో చేరడం అంటే కొత్తగా గడించుకున్న పాతంత్ర్యంలో కొంతభాగాన్ని వదులుకున్నట్లే కాగలదని మనము భావించాము పరాజ్యకూటమికి చెందకపోవడము అంటే శేవలము ఇతరులతగాదాలలో చిక్కుకోకుండా బయటపడడమే కాదు. జరుగుతున్నది అక్రమం అని తోచినప్పుడు సయితము ఏమీ పట్టనట్టు కూర్చోవడము కూడా కాదు. జాగోగుల నిర్ణయాధికారాన్ని పదులెవరికో హస్తగతం చేయకుండానూ, మనం కోరుకున్న పనిచేసేందుకు స్వేచ్ఛలేకుండా దిగ్బంధము ఏదీ జరక్కుండా చూసుకోవడమూ, అంతే పరకూటమికీచెందక పోవడము అంటే. అంతేకాదు ప్రపంచములో వివిధ దేశాలతో సత్సంబంధాలను పెంపొందించుకోడానికి కూడా ఈపద్ధతి ఒకచక్కటి సాధనం. పశ్చిమ రాజ్యకూటమిలో అంతర్భాగమయిన ఫ్రాన్సు కూడా శత్రువుమీద దెబ్బతీయడానికి తగిన శక్తిని తాను పెంపొందించుకునే శక్తి తనకు ఉందితీరాలని, ఆ స్వేచ్ఛను వదులుకోలేనని స్పష్టముచేసింది. ప్రపంచములో ప్రత్యక్ష కూటములు రెండూ పరస్పరము వైరుధ్యభావముతో ఉన్నప్పుడు కూడా ఏ కూటమికీ చెందకూడదన్న వాదము సమర్థనీయమవుతుందన్న మాట. అలాంటిది ఇరు పక్షాలకీమధ్య శతుత్వము కొంత చల్లబడుతున్న ఈ రోజుల్లో, ఉభయవర్గాలలోనూ అంతరంగికముగా సమస్యలూ, ఒత్తిళ్ళూ ఏర్పడుతున్న ఈ తరుణములో ఈ విధానము చాలావరకు తప్పనిసరే కాగలదు.

(ఆకాశవాణి హైదరాబాదు కేంద్రము వార్తా విభాగముసౌజన్యముతో)

ప్రతిదానికీ ప్రభుత్వంపై ఆధారపడవద్దు

చర్మకారులకు రాష్ట్ర మంత్రిణి శ్రీ టి. ఎన్. సదాలక్ష్మి హితవు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

రాష్ట్ర చర్మశుద్ధి కార్మిక సంఘం అధ్యర్యాన ముషీరాబాదులో ఇటీవల జరిగిన బహిరంగసభకు రాష్ట్రచర్మ పరిశ్రమల పరిహాసరంగ ఉపాధ్యక్షులు శ్రీ వి. రామారావు అధ్యక్షత వహించారు రాష్ట్రమంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి సభలో ప్రసంగిస్తూ చర్మపరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వము ఒక కోటి రూపాయలు కేటాయించిందన్నారు. ప్రతివిషయములో ప్రభుత్వముపై ఆధారపడవద్దని చర్మ పరిశ్రమలలో పనిచేయు కార్మికులకు హితవు చెప్పారామె. శ్రీ సి. బి. ఆండ్రూస్, శ్రీ సి. వి. ఎల్. స్వామి, వి. సోమలింగం, ఎన్. యెల్లయ్య ప్రభృతులు ప్రసంగించారు.

ప్రభుత్వ సిబ్బంది కోపరేటివ్ స్టోర్సు

సికింద్రాబాదులో, రాష్ట్రమంత్రి శ్రీ బి. గురుమూర్తి చే ప్రారంభోత్సవం

సికింద్రాబాదు, ఫిబ్రవరి 10

సికింద్రాబాదులో యేర్పాటుచేయబడ్డ ప్రభుత్వోద్యోగుల వినియోగ సహకార స్టోర్సుకు రాష్ట్ర కార్మిక రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వి. వి. రాఘవాచారి అధ్యక్షత వహించారు. శ్రీ వామన్ రావు అంజట్టి సభికులకు స్వాగతంచెప్పారు. శ్రీయుతులు ఎ. ఎస్. మూర్తి, ఏకనాథ్ ప్రసాద్, సి. రామయ్య ప్రభృతులు సభలో ప్రసంగించారు. శ్రీ కె. డి. పంతులరావు వందన సమర్పణ చేశారు.

వివేకానంద శతాబ్ద్యుత్సవము

పనవర్తి, ఫిబ్రవరి 10

ఇక్కడ బహుళార్థ సాధక పాఠశాల ఆవరణములో స్వామి వివేకానందుని శతతమజయంతి ఉత్సవము శ్రీ యర. జగన్నాథ్ రెడ్డిగారి అధ్యక్షతన యీనెల 6వ జరుపబడెను. పలువురు ఉపాధ్యాయులు ఉపన్యసించిరి శ్రీ శతకోపాచారిగారు తమ ప్రసంగములో వివేకానందుడు ఒక గొప్ప శాస్త్రవేత్త మరియు ఆత్మయోగి అని ప్రశంసించిరి. శ్రీ కృష్ణమాచార్యులు మాట్లాడుచు, స్వామి వివేకానందుని జీవితాశయాలను పొనియాడిరి. ఆ మహాపురుషుడు మతమునకు జీవము పోసినవారనిరి. శ్రీయుతులు శ్రీనివాసాచారి, శ్రీనివాసశర్మ వీరభద్రయ్యగారలు శ్లోకములు చదివి వినిపించిరి. జేనిక్ విద్యార్థులు కొందరు కూడా సంస్కృతమునుండి కొన్ని శ్లోకములు చదివిరి.

తరువాత అధ్యక్షులవారు కార్యక్రమమును ముగించుచు, మానవ జీవితమునకు ఎంతేని వేదాంతసారమైన ఆత్మానుసారముగల జీవితము అవసరమని చెప్పిరి.

జేనిక్ విద్యార్థులు "ఆత్మలింగ" మనే ఒక నాటకమును ప్రదర్శించిరి. బుర్రకథకూడ చెప్పబడెను. పాఠశాల ఆవరణము ప్రేక్షకులచే క్రిక్కిరిసియుండెను.

జిల్లాపరిషత్ మిడిల్ స్కూల్ వార్షికోత్సవము

శ్రీ సి-వి- రామానుజాచారి, ప్రధానోపాధ్యాయుని అధ్వర్యమున జి॥ప॥ మాధ్యమిక పాఠశాల పనవర్తి రోడ్ లో, విద్యార్థులరక్షణ వ్యాయామము యీనెల మూడవ తేదీ నుండి ప్రారంభించబడినది. ఈకార్యక్రమము ఒక ప్రత్యేకతను అనగా విద్యార్థులలో క్రమశిక్షణ, దేహపుష్టి మొదలగునవి దృఢపరచుటకై ఏర్పాటుచేయనైనది.

స్కౌటు క్యాంపు

అజ్జకోలు అనే గ్రామము పరిసరములో పనవర్తి రోడ్ లోగల మాధ్యమిక పాఠశాల బాలకటులు. ఈనెల 9వ తేదీ నుండి స్కౌటు క్యాంపును మూడు రోజుల పర్యంతము నిర్వహించియున్నారు ఈ బాలకటులు బృందముతోపాటు స్కౌట్ మాస్టరు వీరితో నున్నారు.

ఆర్. ఎస్. ఎస్. విజయవాడ శాఖ

వార్షికోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 10

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ విజయవాడ శాఖ వార్షికోత్సవము ఆదివారము సాయంత్రము గాంధీ నగరములోని హిందూ హైస్కూలు ఆవరణలో, పురప్రముఖులైన డాక్టర్ శ్రీ బంద్యాల దక్షిణామూర్తి అధ్యక్షతన జరిగింది. భగవద్ధ్వజారోహణ అనంతరాత్మ, స్వయం సేవకులు శారీరిక ప్రదర్శనలు చేశారు. బాల స్వయంసేవకులు పాటపాడుతూ విన్యాసాలు జరిపారు. జన్మభూమి మీద పాట పాడారు. జిల్లా కార్యవాహ శ్రీ కందర్ప రామచంద్రరావు వక్తలను అభ్యర్థులను సభకు పరిచయము చేశారు. శ్రీ ఎమ్. సీతారామాచార్యులు గంభీరముగా వుపన్యసిస్తూ, లా. స్వ. సే స్థాపనకు ముందున్న పరిస్థితులను వర్ణించి సంఘ ఆశయాలను పంథా ద్వారా జరిగిన కృషిని వివరించారు.

అధ్యక్షులు శ్రీ దక్షిణామూర్తి మాట్లాడుతూ, ఆంగ్లేయులు మన దేశములోని పౌరుషాన్ని చంపేశారు. మరల పౌరుషాన్ని పృష్టించాలంటే, చిన్నబాటి నుంచీ ఉగ్గుపాలతో దేశభక్తిని, క్రమశిక్షణను ప్రజలకు నేర్పాలి, అదే సంఘము చేస్తున్నపని. ఈవాడు దేశములో "హిందుత్వము" అంటే ఏమిటో సరిగా అర్థముచేసుకున్న నాయకులుంటే ఈ రకమైన పరిస్థితి వుండేదికాదు మన ధర్మము మాచెత్తితే అవహేళనచేసే పరిస్థితి ఈనాడుంది. కాని మాటికి 10 మంది ముస్లిములు మాత్రమేవున్న మునిసిపల్ పాఠశాలలో, శుక్రవారము నమాజు చేసుకోటానికి కమకూలముగా మార్పులు జరిగాయి. మనమతము, ధర్మము వానికి మాత్రము ప్రోత్సాహము, అభిమానం లభించటములేదు, ఈ సంఘ కృషి అందుకు చాలా అవసరము అన్నారు. (స్వ. వి.)

అంతర్వేదిలో మహాసత్రయాగ సమాప్తి

రాజోలు, ఫిబ్రవరి 10

అంతర్వేది రాజోలు తాలూకా తూర్పుగోదావరిజిల్లాలో శ్రీ ప్రహ్లాదానంద బాలయోగీశ్వరుల వారి దివ్య సంకల్పంతో వైయజ్ఞం కడు వైభవంతో శ్రీ పండిత ధూళిపేట రాజరత్నాచార్యులగారి ప్రహ్మత్వమున వేదోక్తముగా జరుగుచున్నది. ఈసందర్భమున వివాహ, ఉపనయన, అన్నప్రాశన, నామకరణాది సంస్కారములుకూడ జరుగుచున్నవి, ఇంకమ పుత్రకామేష్టి జరిగినవి. శ్రీ పండిత గోపదేవ దార్శనికుల వారి మహోపన్యాసములు జరుగుచున్నవి. నిన్నటి శుభదినమున పోలీసు యిన్సుపెక్టర్ జనరల్ శ్రీ పరమియారు హైదరాబాదు విచ్చేసి యజ్ఞవిధులను జూచి ప్రహ్లాదానంద బాలయోగిగారితో సంభాషణ జేసి మిగుల ఆనందభరితులైరి. శ్రీ ఎం. ఎల్. సి. రామలింగమూర్తిరాజు మొదలగువారు కూడ విచ్చేసిరి. ప్రతిరోజు విరివిగా అన్నదానం జరుగుచున్నది. పూర్ణాహుతి యీ వెలదిన (శుక్రవారంనాడు) యజ్ఞం సమాప్తి అయినది.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్ళు)

మంగళవారం ఫిబ్రవరి 12

ఉ॥6-30 సుప్రభాత్: 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 మాతృముద్దాలు, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-30 విజయవాడవలె, 7 30 వసుమతీదంతాలే: ఖయాల్, 7-45 రఘుబాధ పాడి గ్రాహి, మాధురీకార్ 8-00 అం॥ వా 8-15 విజయలాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-00 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పేరంటం (విజయవాడనుండి రిలే) 1-30 వాద్య గోష్ఠి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ బివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-30 వసుమతీ దంతాలే: ఖయాల్ 6-30 నగరవాణి 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 ఉ-వా, 7-45 రేడియో వార్తావాహిని 8-0 శ్రోతలకోరిన పాటలు 8-30 వేణువు: నిలయ విద్వాంసుడు 8-55 నేటి అంశం 9-00 అం-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 భీష్మ రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు) 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

99.42 మీ (3855 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (612) కిలోసైకిళ్ళు

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్ళు)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 పి, ఇందిరామణి 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, పి. ఇందిరామణి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్ళు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యసందిని సాహిత్య కార్యక్రమము, (విజయవాడనుండి రిలే), 7-45 హైదరాబాద్ ఎ వలె, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: 6-55 మాతృముద్దాలు, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-30 దేశభక్తి గీతాలు, 7-30 ఎస్. రాధాకృష్ణనాయుడు: క్లారినెట్ 8-00 అం-వా, 8-15 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే). 12-10 భారత దేశము చైతన్యశీలము, 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం శ్రీల కార్యక్రమము, 1-30 గీతమంజరి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యసందిని 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 8-00 పాంచజన్యం రూపకము 8-30 కల్పలత శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-55 నేటి అంశము, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రము (హైదరాబాదునుండి రిలే), 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విద్యార్థుల నుంచి రక్షణ నిధి సేకరణ

పశ్చిమ గోదావరి జిల్లా హరిజన హాస్టల్ మేనేజర్ల నిర్ణయం

భీమవరం, ఫిబ్రవరి 10

భీమవరం మునిసిపల్ వసతిగృహ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వసతిగృహ మేనేజర్లసంఘ అధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతన, పశ్చిమగోదావరి జిల్లా సోషల్ వెల్ ఫేర్ హాస్టల్స్ మేనేజర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశము జరిగింది. జిల్లా అన్ని తాలూకాలనుండి (68గురు) మేనేజర్లు హాజరైరి.

వసతిగృహాల పశ్చిమ నిర్వహణకు గాను, తాము నిర్వహించవలసిన బాధ్యతలను గూర్చి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డేనియల్ స్మిత్ ప్రధాన కార్యదర్శి శ్రీ నక్కా చిన వెంకయ్య ఉపాధ్యక్షులు శ్రీ శైలర, కోశాధ్యక్షులు శ్రీ పి. సి డేనియల్, సహాయ కార్యదర్శులు శ్రీ యం. యస్. మూర్తి, జి. సోమన్నగార్లు ఉపన్యసించిరి.

సభాధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్య చైనా దురాక్రమణవలన మన దేశములో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులను గూర్చియు, యీ సందర్భములో సాంఘికసేవా తత్పరులగు వసతిగృహ నిర్వాహకులు జాతీయ రక్షణ కార్యక్రమంలో తాను నిర్వహించవలసిన బాధ్యతలను గూర్చిన్ని రక్షణ నిధికిగాను ఉత్సాహంగా విరాళముల సేకరణ, జాతీయ రక్షణ కార్యక్రమం, జాతీయ అభివృద్ధి కార్యక్రమం, వ్యవసాయోత్పత్తి, విజ్ఞాన ప్రచారం, గ్రామ రక్షణ మొదలుగల కార్యక్రమాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనవలసిన అగత్యతమగూర్చి సుమారు 2 గంటల కాలం గంభీరోపన్యాసం గావించిరి.

అనంతరం సాంఘికసంక్షేమ కార్యక్రమం:- సమితులకు, పరిషత్తులకు వస్తుగింపుటలోగాగ అత్యంత రాలను గూర్చి విమర్శిస్తూ సాంఘిక సంక్షేమం, ప్రభుత్వస్వాధీనములోనే ఉంచవలసినదనియు, 62-63 వరసకుగాను రెసిడెన్షియల్ స్కూలరు విద్యులు, ఎడిషనల్ బోర్డింగు గ్రాంటులుకొంత నిధిని మంజూరు చేయవలసినదనియు, గత రెండు మూడు సంవత్సరముల నుండియు ప్రక్రమంగా నిర్వహించబడుచున్నను ఇంతవరకు రిక్రగ్నేషను కాని వసతిగృహాలకు వెంటనే రిక్రగ్నేషను యివ్వవలసినదనియు ప్రభుత్వం వారిని అర్థిస్తూ తీర్మానించిరి.

మరియు వసతిగృహ నిర్వాహకులు జాతీయ రక్షణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనవలయునని, గ్రామవాలంటరీ దళాలలో విరివిగా సభ్యులను చేర్చిందవలసినదనియు, 63-64 లో ప్రతి వసతి గృహము నందును మాజీ సైనికులు, సైనికుల, బాలబాలికలకు మాటికి 25 గురు తక్కువ కాకుండా ప్రవేశము కలుగజేసి, ఉచిత భోజనవసతులు కల్పించుట పక్షపాతంగా నిర్ణయిస్తూతీర్మానించిరి. రక్షణ నిధిగాను వసతిగృహ విద్యార్థి 1రు 1-0-0 చొప్పున వసూలు చేయుటకు నిర్ణయించిరి. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డేనియల్ స్మిత్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

స్వయం పాలక దినోత్సవం

గోలకొండకోట తెలుగు మీడియం స్కూలులో

హైదరాబాద్, ఫిబ్రవరి 10

గోలకొండకోట ప్రాంతములోని తెలుగు మీడియం స్కూలులో స్వయంపాలక దినోత్సవము ఈనెల 7వ జరుపబడినది. ఈ కార్యక్రమములో స్కూలు విద్యార్థులందరు ఉత్సాహముతో పాల్గొనిరి. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక పెద్దలుచేసిన విద్యార్థుల యొక్క ఉత్సాహము, లోధనా శక్తిని ప్రశంసించిరి, డి-ఇ ఓ- శ్రీ సోమసుందరం వచ్చి విద్యార్థులను ప్రశంసించిరి. శ్రీ బి. వెంకటేశ్వరరావు (సదవతరగతి) ప్రధానోపాధ్యాయుడుగా వ్యవహరించి విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచి జయప్రదముగా ఉత్సవమును జరిపించెను.

కవెంట్రీలోని భారతీయులకు సహాయం

నగర పాలకులచే

లండన్, ఫిబ్ర 10

ఇండ్లలో అద్దెకు ఉండే వారి హక్కులేమిటి? వారికోసం నగర పాలక సంఘం ఆమోదించిన చట్టాలేమిటి అనే వివరాలు కవెంట్రీలో ఉంటున్న భారతీయులూ, పాకిస్తానీలలో చాలా మందికి తెలియవు, పంజాబ్, ఉర్దూ, బెంగాలీ భాషలలో కొన్నివందల జాబులు వ్రాయడం ద్వారా యీ వివరాలను వారికి ఆరోగ్యశాఖ ప్రధానాధికారి తెలియజేస్తున్నారు. ఇట్లు అద్దెకు ఉంటున్న భారతీయుల హక్కుల సంరక్షణకు తగు ఏర్పాటు చేయవలసినదిగా నగర పాలక సంఘాన్ని కోరినవారు ఆధికారి. నగర పాలక సంఘం ఇంగ్లీషులో వ్రాసే జాబులను వివిధ భాషలలోకి అనువదించే విషయంలో మిడ్ లెండ్స్‌లోని ఇస్లామిక్ అకేడమీ, బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం సహాయమును కోరినారు.

ఎల్గిందల్‌లో హిందీ ప్రమాణపత్రాల వితరణోత్సవము

కరీంనగర్, ఫిబ్ర 10

హైదరాబాద్ హిందీ ప్రచార సభకు చెందిన గత (వివిధ) హిందీ పరీక్షల్లో కృతార్థులైన అభ్యర్థుల ప్రమాణపత్రములను గత నెల 31 వ తేదీ సాయంకాలము స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ పి. పార్థసారధి పంచిపెట్టిరి. అభ్యర్థులు తమ అధ్యక్షోపన్యాసంలో త్వరలోనే హిందీ భాష ఆంగ్లభాష స్థానమును స్వీకరించనున్నదని ప్రతిపాదుడు హిందీభాషను అభ

10 వ సంయుక్త వారం

ప్రభాత్ లో
ప్రత్యేక వేళలు:
2-00, 6-00, 9-30

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్ - హైదరాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 7-30, 10-45.

—విజయ విడుదల.

నేటి రాత్రి
పద్మిని పిక్చర్స్:

పెంపుడు కూతురు

(తెలుగు)



నిర్మాత దర్శకుడు:
బి. ఆర్. పంతులు

తా: ఎన్. టి. రామారావు, హరనాథ్ రాజు, రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ, లంకాసత్యం, దేవిక, రమాదేవి, అరుణశ్రీ, మాలతి.

కమల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 7-30, 10-30 గం॥

అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 7-30, 10-30 గం॥

మార్కండేయ - వరంగల్
రోజ్ - కరీంనగర్

4వ సంయుక్త వారం
ఎల్. బి. లక్ష్మన్స్:

అస్లీ-నక్లీ

తా: దేవానంద్, సాధన, సంధ్యారాయ్.

బసంత్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 7-30, 10-30.

అజంతా - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 7-30, 10-30
మరియు హాబీబ్ - (నాందేడ్)

శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్
వరంగల్.

అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

18 వ సంయుక్త వారం
సారథి స్టూడియోస్.

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ

దీపక్ సెలెక్టు
హైదరాబాద్ లోలాలం
ఆటలు: 2-00, 7-30, 10-30.

—నవయుగ.

ఫిబ్రవరి 12 న సంగంవద్ద సర్వమత సమైక్య ప్రార్థనలు

గాంధీ వర్ధంతి సందర్భమున

హైదరాబాదు, ఫిబ్రవరి 10

మత ప్రవక్తలతోసహా, మహా పురుషులెవరూ ప్రత్యేకంగా ఏమతమునకూ చెంది యుండలేరు. దివ్యత్వము పొందిన సుహృదీయులందరు, పాక్షిక వ్యవస్థకు అతీతులుగా పాక్షాత్తు వక్షిక ఆనంద స్వరూపులుగానే పరిఢవించారు. అట్లే పూజ్య బాపూజీకూడా సర్వకాల సర్వావస్థలయందు సత్య జ్ఞానముతో మెలగిన్ని పందగ్యాల లోను, అన్నిరంగాల వ్యవహారాలను ఏకత్వముపై మరల్పుటకే ఎడతెగని కృషి చేశారు.

మహాత్ముల జీవనము, మరణము వారి ప్రగాఢమైన ఆశయము నను సరించే యుండుట పరిపాటి. సోక్రటీస్, జీసస్, గాంధీజీల జీవులు భౌతికదేహములను విడచిన ఘట్టాలు. ప్రపంచక దృష్ట్యా, ఘోరమైనవే, అయినను వాటి ప్రభావం, కాని శరాలవారి మనస్సులపై బహుచిశేషంగా పడుట గమనించదగ్గ విషయం. వారి ఆశయం దివ్యశక్తి బలంతో వారు జీవించి యున్న వాటికన్న శీఘ్రగతిని పురోగమించి సఫలీకృతం అవుతుంది.

గాంధీజీని రాజకీయవేత్తగానో, లేక ఎట్టి ఆధ్యాత్మిక వాదిగానో చూచుట అనుచిత దృష్టియే అగ లదు. మానవ జీవితమునకు సంబంధించిన రంగాల విషయాలన్నింటిని సమన్వయ దృష్టితో యోజించి, ఆ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, మానవకోటి అభ్యుదయ మార్గాన ముందుకు సాగుటకు త్రికరణ శుద్ధితో కృషిచేసిన విశ్వ సంస్కర్త మహాత్మగాంధీ. మానవాళికి మార్గదర్శిగా, ధార్మిక కార్యక్రమాలకు సారథిగా, మొత్తం సామాజిక జీవితమునకు జ్ఞానజ్యోతిగా వ్యవహరించారు బాపూజీ.

1948 జనవరి 30తో మనకు పూజ్య బాపూజీతో ప్రత్యక్ష సంబంధం అంతరించింది. ఆ ఫిబ్రవరి 12 వరకు అంత్య క్రియలే సముచిత రీతిని సాగించి, ఆనాడు మహాత్ముని చితాభస్మమును విమానములపై తీసుకువెళ్ళి సముద్రములోను, జీవ నదులన్నింటిలోను కలుపుట జరిగెను ఆ విధంగా కలిపిన కాపులలో సాధారణంగా గాంధీ ఘాట్ లను నిర్మించి ప్రతి ఏటా ఫిబ్రవరి 12 న, గాంధీజీకి సంబంధించిన ఇతర దినములలోను అధికారములోనున్న వారు రాజలాంఛనాలతోను, మిగిలినవారు భక్తిప్రేమ గౌరవ, అదరాభిమానాలతోను దేశ పితకు శ్రద్ధాంజలి అర్పించుట జరుగుతూంది.

ప్రధానమైన నిర్మాణ కార్యక్రమం 1931 లో విజయవాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో ఆమోదించబడింది. దాని ప్రాముఖ్యము కాంగ్రెస్ హిస్టరీలోనే గాకుండ గాంధీజీయొక్క దేశము యొక్క చరిత్రలో సహితం ఉంది. అనిశ్చిత కారణముగానే విజయవాడకు ప్రత్యేకత ఏర్పడింది. అందుచేతనే గాంధీజీ చితాభస్మముకృష్ణానదిలో విజయవాడవద్ద కలుపుట జరిగెను. ఆనాటినుండి, యీనాటివరకు 16 సంవత్సరాలు పాగిచుకుంటున్నాము అయినప్పటికీ వేటివరకు కృష్ణ ఒడ్డున, విజయవాడవద్ద, గాంధీ ఘాట్ ను నిర్మించుకోలేక పోయాము. కాని హైదరాబాదులో మూసీ, ఈసా నదుల సంగంవద్ద గాంధీజీ చితాభస్మములను కలుపుట, అచ్చట గాంధీ ఘాట్ ను నిర్మించుటకూడా జరిగింది.

ఈ సంవత్సరం ఫిబ్రవరి 12 మంగళవారమునాడు ప్రతి ఏటా సాగించే కార్యక్రమాలను తోడు, ఉదయము 10 లగాయితు 12 గంటలవరకు హైదరాబాదు సంగము గాంధీఘాట్ ఆవరణలోను, విజయవాడవద్ద కృష్ణానది ఒడ్డున అన్ని మతములకు సంబంధించిన ప్రార్థనలు జరుపబడును. తమ కుల రాజకీయ, సాంఘిక, భాషా, ప్రాంతీయవాది విభేదాలు అంతరించి, విశ్వమానవ సౌభ్రాతృత్వముతో మానవాళి, వసుధైక కుటుంబముగా వర్తించాలనెడిది మహాత్ముని ఆశయం. నేటి పరిస్థితులలో ఈ ఆశయము, సత్వరము ఈడేరుట అత్యవసరము, అందుకై సర్వశక్తులను వినియోగించి కృషి చేయవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది.

మోటారుకారు ప్రమాదాలు

నివారణకు కొత్త పరికరం

లండన్, ఫిబ్రవరి 10

కొత్త మోటారు కార్లలో యేది యెంత వేగముగా పోతుందో నిర్ణయించడంద్వారా రోడ్లపై మోటారు కార్ల ప్రమాదాల నివారణకు ఉపయోగపడే కొత్త పరికరమును డెగెనామ్‌లోని ఫోర్డ్ కంపెనీ కార్ఖానాలో తయారు చేస్తున్నారు. ముందు వెళ్ళే మోటారుకారును తప్పించుకునివెళ్ళాలని కొంతమంది మోటారుకారు యజమానులు యత్నిస్తారు. ముందు వెళుతున్న కార్లను తనకారు దాటడానికి యెంత వ్యవధి పట్టేది డ్రైవరుకు ఈ ఎలెక్ట్రో మాగ్నెట్ పరికరం తెలియచేస్తుంది.

ప్రపంచాధిపత్యమే చైనా ఆదర్శం

శత్రువును తరిమివేయుటలో ఐక్యత, కృతనిశ్చయం అవసరమని

డా॥ సి. పి. రామస్వామి అయ్యర

హైదరాబాద్, ఫిబ్రవరి 10

చైనానుండి ఇటీవల అందిన సమాచారం- ఇది అనుకొనినంమీ కాదు- యేర్పడిన సందిగ్ధస్థితిని, సమకూరుతున్న అవకాశాలను విశదం చేస్తుంది.

జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో అట్టి సంకటస్థితి యేర్పడినప్పుడు అంకటంగానీ, లేదా నిరుత్సాహపడటము గాని జరుగరాదు. పై పెచ్చు ఈ దురాక్రమణను ప్రతిఘటించాలనీ, మన జాతీయ స్వాతంత్ర్యతరతరాలుగా అలవరచుకున్న మనదృక్పథానికి వ్యతిరేకమయిన ఈ జీవిత సిద్ధాంతాన్ని ప్రతిఘటించాలనీ కృతనిశ్చయులయి భారత ప్రజలందరు ఐక్యతతోఒకటిగా పోవాలనీ అది సూచిస్తుంది.

శ్రీకృష్ణుడు వ్యాసునినందేశాలు మనసు చెడకోటానికి ప్రస్తుత స్థితి మనకు అవకాశాన్ని గూడా సమకూరుస్తుంది.

మన సంస్కృతికి రెండు లక్షణాలున్నాయి. ఒకటి విలయినంతవరకు ధర్మంగా "అహింస" మ అనుసరించడము లేదా యితరులకు హాని కలిగించక పోవటం. రెండవది విచ్ఛిన్నశక్తులు, దుష్టశక్తులకు వ్యతిరేకముగా మనశక్తి కొలది పోరాడవలసిన విధి ఉన్నదని తెలుపడం శివ, శక్తి, విష్ణువు యొక్క అవతారాలు, దుష్టశక్తుల వినాశనానికి ఉద్దేశింపబడినవని మన మనగ్రహింపవలసి ఉన్నది.

అంతర్భూతమైన ఈర్ష్య

మార్క్సిజమ్, లెనినిజమ్‌లను వివరించటానికి తనకు మాత్రమే అర్హత ఉన్నట్లు చైనా ఈరోజున చెపుతున్నది లెనిన్ మాత్రమేగాక మావో సేటుంగ్ స్వయముగా వివరించి దీర్ఘకాలముగా ఆశిస్తూ బాగా ప్రచారం చేయబడిన విధానాల ప్రకారం చైనా ప్రపంచ మార్పుకూ, ప్రపంచాధిపత్యానికీ ఒక కార్యక్రమాన్ని ఉపక్రమించింది.

1956 లో నేను చైనాకు వెళ్ళినప్పుడు ఆసియా నాయకత్వ సమూహర్జనకు చైనా రూపొందించిన ఏకసూత్రి కార్యక్రమాన్ని గురించి విన్నాను. భారతదేశపు వాటితోసహా యితర కార్యక్రమాలు, విధానాలతో సహా యితరవాటి యెడల ఆ దేశానికి గలతిరస్కారం, ఈర్ష్యను గురించి కూడ తెలుసుకున్నాను.

తాము స్నేహితులమన్న చైనా అంధ్రపు మాటల మూలకముగా అనుమానాలు కలుగుతున్నవి. అయిన వారికి ప్రస్తుత వివాదం కనువిప్పుగా ఉండగలదు. శ్రీ చౌఎన్‌లై పంచశీలఒడంబడికలు తెలిపుచున్న భావాలలోనిజాయితీఉన్నదనమ్మినప్రధానమంత్రికి ముఖ్యంగా చైనా ప్రవర్తన బాధకలిగించవచ్చును

ఇంతవరకు, ప్రవర్తనతో తాత్కాలిక వ్యత్యాసాల మూలకంగా ఉత్పన్నమైన జీవిత విధానం, ఆదర్శాలలో ఉన్న ప్రాథమిక విభేదాల మూలాన అభివృద్ధి చెంది, సర్వదా యెదురౌతుందే ప్రమాదాన్ని గురించిన హెచ్చరికగా గూడా ఇది పని చేస్తుంది.

ప్రస్తుతావసరం

కాబట్టి ప్రస్తుతావసరం యేమంటే మొదటిది ప్రస్తుత పరిస్థితిని గూర్చి పెట్టుకున్న భ్రమలను విడనాడటం- రెండవది దురాక్రమణదారుని తొలగించి శత్రువుకు పోగొట్టుకున్న భూభాగాలను తిరిగి పొందటానికీ, మన పరిహార్దులను పరరక్షించుకోటానికీ మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిలబెట్టుకోటానికీగాను మనల నందరిని ఆర్థికముగాను మానసికముగాను వ్యవస్థీకరించుకోటానికీ మనకు రక్షణ కలిగించుకోటానికి మన మందరం పూర్తి ఆత్మ సమర్పణోత్సాహముతో పగ తీర్చుకుందామన్న భావముతో కాక సమైక్యతతో కృతనిశ్చయులమై మెలగాలి.

ఈఅవసర పరిస్థితిలో మనకు వెన్నెంటనే సహాయము అందజేస్తూ అనేక విధాల స్నేహపూర్వకమైన సహకారాన్ని అందజేస్తున్న దేశాలకు ప్రభుత్వాలకు మనము కృతజ్ఞులమై ఉండవలసి ఉన్నది.

(ఆకాశవాణి సౌజన్యముతో)

చైనావారు పట్టుబడిన భారత సైనికులు

హాంకాంగ్, ఫిబ్రవరి 10

గత సంవత్సరం ఇండియా - చైనా సరిహద్దులో జరిగిన పోరాటములో చైనావారు పట్టుబడిన భారత సైనికాధికారులలో మరో 82మంది పేర్లను పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి చైనా విదేశాంగం నిన్న తెలిపింది.

ఆంధ్రసారస్వత పరిషత్ కృషి

జడ్చర్ల సభలో ప్రస్తుతి

జడ్చర్ల, ఫిబ్రవరి 10

ఫిబ్రవరి 2, 3 తేదీలలో పరిషత్తు ఆధ్వర్యాన ఉన్నత పాఠశాల శాఖా భవనమున నిర్వహించబడినవి. 3 వ తేదీ సాయంత్రము 5-30 గంటలకు పలువురు విద్యావంతులు వాగ్వితండవం అత్యవసర ప్రత్యేక సమావేశము జరిగినది. పార్థివ పిదప శ్రీ శాస్త్రి రామ శర్మ వైద్యగారధ్యక్షత వహించిరి. ఆంధ్ర సారస్వత పరిషత్తు - పరిషద్ధ్యేయములను గూర్చి పరిషత్కార్యదర్శులు శ్రీ దేవీ ప్రసాద్ గారువివరించిరి. తరువాత, శ్రీ ఎస్. వి. పాటిల్ బి. ఏ. శ్రీ వాసుదేవరావు, విద్వాన్, శ్రీ కె. నారాయణగౌడు, శ్రీ కె. భాస్కరమూర్తి బి. ఏ. బి. ఇడి; డాక్టర్ ఆర్. సత్తయ్య, ఆంధ్రత్వము, ఆంధ్ర సారస్వతమును తత్సారస్వత ప్రచారావశ్యకతను గూర్చి ఉపన్యసించిరి. భాషాభిమానం గల వక్తివాడును "ఆంధ్ర"మును నేర్చుకొనుట కనువగువిధమున పరిషత్తుల నిర్వహించుచున్న "పరిషత్తు" సేవను శ్లాఘించిరి. శ్రీమతి సుశీలా దేవి పాటిల్ గారు.

కేంద్ర వ్యవస్థాపకుడు శ్రీ "ప్రభు" తానా కేంద్రముల స్థాపన విషయమున గైకొన్న ఉత్సాహమునకు కారణము లను తెలిపినారు. ఉచితముగ తరగతులు నిర్వహిస్తూ, సంస్కృతాంధ్రములను "సుహృద్గోష్ఠి"వారు ప్రజోపయోగకరముగా నేర్పించుచున్నారనియు, ఇష్టమున్నవారందరు చేరి నేర్చుకోవచ్చుననియును తెలిపినారు శ్రీ "ప్రభు".

అధ్యక్షులు తమ ఉపన్యాసమున " .... ఈ విషయమై నావలన గలుగు సహాయమును మీరందరుపయోగించుకోవచ్చునన్నారు.

వ్యవస్థాపకుని కృతజ్ఞతలతో సభ ముగిసినది.

ఉదయశంకర్ బృందం ప్రదర్శనలు

అమెరికాలోని వివిధ నగరాల్లో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఉదయశంకర్ నాట్య బృందము అమెరికాలోని పలుప్రదేశాలు, పట్టణాలలో ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను రంజింపజేసింది. భారతీయ పౌరాణిక ఐతిహాసిక, మత విషయాలకు సంబంధించిన అనేకఉపాఖ్యానాలను నాట్యరూపకాలుగా ఆ బృందము అమెరికాలో రెండునెలలపాటు ప్రదర్శించింది. ఆ బృందద్వ్యాత నాట్యశిఖామణి ఉదయశంకర్ వయస్సు 62 సంవత్సరాలు-

లాస్ ఏంజలెస్ (కాలిఫార్నియా) లోని ఆక్సిడెంటలు కాలేజీలో ఉదయశంకర్ నాట్యబృంద ప్రదర్శనలను వెయ్యి మంది అమితోత్సాహముతో తిలకించారు. వారిలో ఆ కాలేజీ ప్రెసిడెంటు, కళాచార్యుడుయిన రాబర్టు హాన్సన్ కూడా ఉన్నారు. ఆయన ఇండియాలో ఒకసంవత్సరకాలము ఇటీవలేతిరిగి వచ్చారు. భారతదేశములో ఉండగా ఉదయశంకర్ నృత్యము కూడా శ్రీ హాన్సన్ తిలకించారు. కాలేజీలో జరిగిన ప్రదర్శనకు ప్రేక్షకులు ప్రశంసిస్తున్నప్పుడు అక్కడి భారతీయ విద్యార్థులకు అది యెంతో గర్వకారణమయింది.

మార్పుఆసియాసాంఘిక,సాంస్కృతిక చరిత్ర విద్యార్థులకు ఆ నృత్యాలు కూడా చదువుకొన్న సంగీత నాట్య విషయాలను జ్ఞప్తికి తెచ్చి పరమానందము కలిగించినవి. ఆ కాలేజీలో ఈ ఏడాది జరిగే కళాప్రదర్శనల్లో కొలి కార్యక్రమముగా ఈ భారతీయసంగీత నాట్యప్రదర్శన జరిగింది.

అమెరికాలో పలుప్రాంతాల విమర్శకులు, పత్రికలు శ్లాఘించినట్టుగానే లాస్ ఏంజలెస్ టైమ్స్పత్రిక సమీక్షకుడు వాల్టర్ ఆర్లన్ కూడా ఉదయశంకర్ నాట్య బృందాన్ని వేనోళ్ళ పొగిడారు.

తదితర నృత్యాలకంటే భారతీయ నృత్యాలు ముఖ్యముగా శంకర్ ప్రదర్శనలు కళాస్నిగ్ధతకి చాలా సన్నిహితముగా ఉంటవి. భక్తి, కరుణ రసభరితముగాను, హృదయంగమముగాను ఉన్నది. పాశ్చాత్య నృత్య రూపకాలు ముఖ్యముగా భద్యమూపకము వర్ణనాత్మకం. నేటి మహా నాట్య ప్రదర్శనల్లో ఇదొకటి అని ఆయన ప్రకటించారు.

భువనగిరి తాలూకాలో రిపబ్లిక్ వేడుకలు

భువనగిరి, ఫిబ్రవరి 10

14వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా సంజీవనగర కాలనీ వాసులు గతనెల 26వతేదీ ఉదయము పచ్చని తోరణములు పండి ముగ్గులతో అలంకరించుకొన్నారు. తర్వాత నేషనల్ హాట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పాపయ్య జాతీయ సభాకమును ఎగురవేశారు.

భువనగిరి హైయ్యర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు ఉదయముర్గంటలకు ప్రభాత్ ఫేరీ జరిపినారు.

వివిధ మాధ్యమిక, ప్రాథమిక పాఠశాలలలో ఆయాప్రధానఉపాధ్యాయులు జండాను ఎగురవేసిరి. విద్యార్థులకు మిఠాయి పంచబడినది.

ప్రభుత్వ కార్యాలయ భవనాలపై ఆయా అధికారులు జండా వందనము జరుపుకొనిరి. తాలూకా కాంగ్రెస్ కార్యాలయములో టి. లక్ష్మారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు జండా వందనం జరిపిరి.

వివిధ గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ పంచాయతి అధ్యక్షులు వారివారి కార్యాలయాలపై పతాకముల ఎగురవేశారు. తాలూకాలో రిపబ్లిక్‌దినోత్సవ వేడుకలు జరుపుకొన్న గ్రామాలపేర్లు యివి: హనుమాపురము, వడపర్తి, మర్యాల; చీకటిమామిడి, జలాల్‌పూర్, బస్వాపురం, తుర్కపల్లి, వాసాల్‌మర్రి మాదాపురం, గుండ్లపల్లి, యాదగిరిపల్లి, సైదాపురం, మాసాయిపేట్, రఘునాథ్‌పూర్, చల్లూర్, గౌరాయపల్లి, నిమిలె, పాముకుంట, రాజపేట, బాందుగుల్, రేనుకుంట, బేగంపేట్, దూదివెంకటాపురం, పారిపెల్లి సోమారం. కొలనుప్యాక్, ఆకేర్, రాజాజుపేట్, గోలనకొండ, కొల్లూర్ మాటూర్, అమ్మనకోల్, మూటకోదూర్, చౌల్లేర్, మస్తాల్‌పల్లి, చీమలకొండూర్, వంగపల్లి, ముంతపురి, బహద్దూర్‌పేట, చిన్నకడుకూర్, పెదకందుకూర్, రాయిగిర్, బండసోమాల్, చందుపట్ల, ఎర్రంబెల్లి, నందనం, బొల్లెపల్లి, అనాజుపూర్, చేకుల సోమార, మోదుంపల్లి,చిన్నరావుల్‌పల్లి, పెద్దరావుల్ పల్లి, బ్రాహ్మణ్‌పల్లి, రాఘవాపూర్, జూలూర్, పోచంపల్లి, ఎక్కిరాల, కప్రాయపల్లి వీ వీ నగర్, కొండమడుగు, గూడూరు, అనంతాపుర, మేడిపల్లి, అవిపురం.

తూర్పు రైల్వేకు ఎ.సి. విద్యుత్ పరికరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

26 కె.వి. కరెంటు సైకిల్ ఎ.సి. విద్యుత్పరికరాలను కాంతదేశము లోని తూర్పు రైల్వేకు బ్రిటన్‌లోని అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ ఇన్ గ్లీస్ ఎలక్ట్రికల్ కంపెనీ లిమిటెడ్ సప్లయిచేయనున్నది. 5 అడుగుల 6 అంగుళాల మార్గంలో నడిచే 12 అడుగుల వెడల్పు రైలు పెట్టెలకు పైన పేర్కొనిన ఎ.సి. విద్యుత్ పరికరాలను అమర్చుతారు.

గ్లాస్‌గోలోవారు రైలుమార్గములో నడిచే రైళ్ళలో గత 15 నెలలుగా ఎసివిద్యుత్ పరికరాలను వాడగా చాలా ప్రయోజనాలు కలిగినవి. అదివరకు స్టీమ్‌రైళ్ళపైనే ఆదాయానికి రెండింతల ఆదాయం ఇప్పుడు వస్తున్నది ప్రయాణముచేసే వారిసంఖ్య కూడా రెట్టింపుకు పెరిగిందని రైల్వే అధికారులు చెప్పారు.

ఎగిరే పరిశోధనాలయం

లండన్, ఫిబ్రవరి 10

హాకర్ ఒడ్లర్ సంస్థ తయారుచేయనున్న ఉపవిక్షేపణ 4 సీటెట్ విమానమును "ఎగిరేపరిశోధనాలయము"గా బ్రిటిష్ వైమానికశాఖ వినియోగించనున్నది, విల్టుషైర్‌లోని బాల్కమ్బేస్ స్థావరములో పనిచేస్తుంది ఈ పరిశోధన విమానము, రాడార్, రేడియో తదితర ఎలెక్ట్రానిక్ పరికరాలను అమర్చలేదు, కమ్ప్యూటర్ లూ, ప్రత్యేక ఫొటోగ్రాఫిక్ పరికరాలూ కూడా ఉంటవి విమానంలో. విమాన యాన పరిశోధనలకు ఉపయోగిస్తారు ఈ విమానాన్ని.

ఈత నేర్చుకునేందుకు ఉపయోగపడే దుస్తులు

లండన్, ఫిబ్రవరి 10

పిల్లలు ఈత నేర్చుకొనడానికి ఉపయోగపడే కొత్త పరికరములను వైలాన్ దుస్తులు బ్రిటన్‌లో ఒక ఉపాధ్యాయుడు తయారు చేశాడు. ఈత దుస్తులకు - పరిమాణాన్నిబట్టి - చుట్టూ 8-10 జేబులుంటవి పైభాగం మూసివేసి ఉంటుంది.

ఈ సూట్ వేసుకుని కొలనులో పిల్లవాడు దిగుతాడు. ఈత చేతకాక పోయినా మునిగిపోడు- నీళ్ళలోతేలుతాడు. చేతులూ, కాళ్ళూ ఆడించి ఈత నేర్చుకునే దశలో సూట్ జేబుల్లోని పరికరాలను నెమ్మదిని నెమ్మదిగా తగ్గించవచ్చు.

ఇబ్రాహింపట్నం చెరువులో ఫ్లయింగ్ క్లబ్ విమాన ప్రమాదం

అన్వరుల్లులూం కాలేజి విద్యార్థి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 10

స్థానిక ఫ్లయింగ్ క్లబ్ విమానాన్ని నడుపుకున్న అన్వరులూం కాలేజి విద్యార్థి హమీద్ రజాఖాన్ (21)యీ ఉదయం ఆవిమానం ఇబ్రాహింపట్నం వద్దగల ఒకచెరువులో కూలిన ప్రమాదమందు చెరువులోనే మరణించాడు. ఆతనితోపాటు విమానములో ఉన్న గాంధీ మెడికల్ కాలేజి విద్యార్థి హాదీఅలీఖాన్ (22) ఒడ్డుకు ఈదుకు వచ్చాడు.

ప్రమాదస్థలంవద్ద ఉన్న ఒక ఆర్. టి. సి. డ్రయివరు రజాఖాన్‌ను కాపాడేందుకు ప్రయత్నించి విఫలుడైనట్లు తెలుస్తున్నది. హాదీఅలీఖాన్‌నుగాయాలతో ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు.

విమానం కూలినతర్వాత హమీద్ రజాఖాన్, హాదీఅలీఖాన్‌లు యిద్దరూ బెల్టులువిప్పుకొని నీళ్ళలోకిదూకి ఈదుకున్నారట. కానికొంతసేపటికిహమీదు మునిగిపోయాడట. చనిపోయిన హమీద్ రజాఖాన్ 150గంటల ఫ్లయింగు పూరి చేసి పైలట్‌గా అర్హత పొందిన ఎన్. సి. సి. విమాన విభాగం శిక్షకుడుకూడా. ఆతడు జామాఖాన్ డిప్యూటీకలెక్టర్ ఇబ్రాహంఅలీఖాన్ కుమారుడు.

బావిలో శవం

ఆల్వాల్ పోలీస్ స్టేషన్ అధీనంక్రింద ఉన్న జవహర్‌నగర్ కాలనీలోని ఒక బావిలో కాళ్ళు చేతులు కట్టివేయబడి పడిఉన్న మహ్మద్ యాకూబ్(12)అను వాడిని శవం శుక్రవారంనాడు కొరికింది; పోస్టుమార్టం అనంతరం దర్యాప్తు సాగించబడుతున్నది.

ఆత్మహత్య?

బేగంబజారులోని పశాన్ వాడిలో నివసిస్తున్న గేబ్రియల్ (40) అను వాడు ఈఉదయం ఆసుపత్రిలో చేర్చబడినవెంటనే చనిపోయాడు. బహుశా ఆతడు విషం పుచ్చుకున్నాడా అన్న అనుమానం పై పోలీసు దర్యాప్తు ప్రారంభమైంది.

.....

ప్రజాసహకార సంఘం

శ్రీ బల్వంతరాయి మెహతా అధ్యక్షతన యేర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

శ్రీ బల్వంతరాయి మెహతాఅధ్యక్షతన సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్ ఒక ప్రజా సహకార సంస్థను యేర్పాటు చేసింది. ఈ సంస్థలో ఈక్రిందివారు సభ్యులుగా నియమితులయ్యారు. శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్, శ్రీమతి లక్ష్మి ఎస్. మీనన్, శ్రీ ఎస్. ఎస్. ద్వివేది, శ్రీ యు. ఎస్. దీక్షిత్, శ్రీ ఎల్. ఎస్. మిశ్రా, కర్నల్ బి. హెచ్. జైది, శ్రీ సేవక్ రాం, శ్రీ ఎస్. అహ్మద్ మెహది, శ్రీ ఎల్. సి. జైన్, కుమారి ముకుల్ ముఖర్జీ, శ్రీ ఎ. యి. టిబారో శ్రీ బ్రిజ్ మోహన్, శ్రీమతి అనిస్ కిద్వాయ్, శ్రీ ఇందర్ జీత్, శ్రీ తిలకరాం పాలీవాల్, శ్రీ సతీష్ చంద్ర, శ్రీ శ్యాంప్రసాద్ వాసవదా, రోటరీ క్లబ్ ప్రతినిధిఒకరు, శ్రీ వి. కె. గుజ్రాల్.

.....

ఇంగ్లీష్ భాషా బోధన

శిక్షణలకు అదనముగా

10 లక్షల పౌనులు

లండన్, ఫిబ్రవరి 10

ఆంగ్లభాషాబోధన శిక్షణవిషయములో బ్రిటిష్ కౌన్సిల్ అదనముగా పౌనులు 10 లక్షల పౌనులు వెచ్చించుతుంది. ఆయాదేశాలప్రభుత్వాలు కోరితే ప్రతికల వారికి సహాయపడేందుకు బ్రిటిష్ పత్రికా రచయితలను విదేశాలకు పంపించే సంగతిని కూడా పరిశీలించుతామని సాంఘికసహకారశాఖ మంత్రి శ్రీ డెన్నిస్ వాన్సర్ కామన్స్ సభలో చెప్పారు. వర్ధమానదేశాలలో బ్రిటిష్ కౌన్సిల్ ప్రాతినిధ్యాన్ని పటిష్టము చేస్తారు. ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో బ్రిటిష్ సమాచార శాఖలు అభివృద్ధి చేస్తారు.

ఇంటి ఆవరణలో ఈత కొలను

లండన్, ఫిబ్రవరి 10

ఇంటి ఆవరణలో ఈత కొలను నిర్మించుకొనడానికి ఉపయోగపడే పరికరాలను బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేస్తున్నది. ఇట్టి కొలనును వాడిన సంస్థ నిర్మించితే పౌ3,000లు అవుతుంది. ఇండ్ల యాజమానులే ఈ పరికరాలతో నిర్మించుకుంటే పౌ 500 నుంచి పౌ 800 అవుతుంది కొలను ఉండే కాంక్రీట్ బ్లాక్‌లతో పరస్పు గోడలను ఉక్కు మరకలతో భూమికి బిగిస్తారు. ఆ తరువాత బ్లాక్‌లతో తడి కాంక్రీట్ పోస్తారు. అవసరమయ్యే ఇతర చేరికలూ అంతా కూడా సప్లయి సస్తారు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం వ్యవహారాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం కార్యదర్శిపదవికి శ్రీ పోతుకూచి సాంబశివ రావు రాజీనామా ఇచ్చారని తెలుస్తున్నది. కార్యవర్గ సభ్యులుగాఉన్న శ్రీ వేదుల రామకృష్ణ వరప్రసాదరావు, శ్రీమతి దుళ్ళ శారదకూడా రాజీనామాఇచ్చారట.

ఈకార్యవర్గం అధ్యక్షుడైన కొండ్రెడు గ్రంథాలయం వక్రోత్సవాలు జరిగాయి.

ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ బేగంపేట

మోటార్ వాహనం అమ్మకం

బాగా నడచుచున్న స్థితిలో వున్నట్టి 1948 మోడల్ "శామర్ ప్యాసింజర్ కోచ్" అమ్మకమునకు 27-2-1969 సా॥ 3-0 గం. లోపు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ ఫారములు మా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నుండి ఫారమునకు రు. 2/- (వాపసు యివ్వబడు) చెల్లించి ఆఫీసు పనిదినములలో ఉ॥ 10-0 నుండి సా॥ 3-0 మధ్యన పొందవచ్చును. అందిన మా ఆవరణలో తనిఖీ చేసుకోవచ్చును.

ఇతర వివరములకు: సీనియర్ స్టోర్స్ అండ్ సప్లయిస్ ఆఫీసర్ ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ బేగంపేట, హైదరాబాద్-16 లో సంప్రదించవచ్చును.

నేడే సా॥ 3-30 కు ప్రారంభం

ఉత్తమ వినోదము నిచ్చు చిత్రం

కొలంబియా పిక్చర్ సమర్పించు:

"లాస్ ఆఫ్ కార్ మన్"

(టెక్నికలర్)

తా॥ రిటా హేవర్త్, క్లైనిస్ ఫోర్డ్, లూథర్ అడ్లర్

నౌరంగ్ - (హైదరాబాద్) (ఏర్ కండిషన్డు)

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, రాజసులోచన, రమురామయ్య, లీలావతి, పద్మనాభం, మీనాకుమారి, రాజనాల, కాంతారావు.

దర్శకత్వం: సి. ఎస్. రావు. సంగీతం: ఘంటసాల.

సాగర్ - హైదరాబాద్ మనోహర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 7-30, 10-45

రాజరాజేశ్వరి - వరంగల్ అశోక్ - విశాఖపట్నం

—తస్టుడియో విడుదల.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 179 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భువాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00

కీ॥ శే॥ కురుగంటి సీతారామయ్యగారు ప్రచురణలు.

(1) కురుగంటి కథావళి రూ. 1-50

(2) షడ